RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:29 హైదరాబాద్, శుక్రవారం, 11 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00

## నేను ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటాను

### రాజీనామా చేయమని కాంగ్రెస్ హైకమాండ్ నన్ను ఆదేశించలేదు

### శివకుమార్‌కు దారి ఇవ్వాలంటూ కాంగ్రెస్ హైకమాండ్ కోరిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు

### ఇప్పటికే స్పష్టత ఇచ్చాను.. సీఎం సిద్ధరామయ్య

బెంగళూర్ జూలై 10–

'నేను ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటాను. రాజీనామా చేయమని కాంగ్రెస్ హైకమాండ్ నన్ను ఆదేశించలేదు. నేను సీఎంగా దిగిపోయి డీకే శివకుమార్‌కు దారి ఇవ్వాలంటూ కాంగ్రెస్ హైకమాండ్ కోరిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఈ విషయంపై నేను ఇప్పటికే స్పష్టత ఇచ్చాను. జులై 2న ప్రకటన కూడా చేశాను. ఆ రోజు డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. డీకే శివకుమార్ సీఎం కావాలని ఆశపడుతున్నారు. అందులో తప్పు లేదు. అయితే ప్రస్తుతానికి కుర్చీ ఖాళీగా లేదు అంటూ చెప్పుకొచ్చారు.ముఖ్యమంత్రి పీఠంపై డీకే శివకుమార్ సీఎం సిద్ధరామయ్య ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు ఉంటారంటూ జరుగుతున్న ప్రచారంపై కూడా సిద్ధరామయ్య స్పందించారు. 'రెండున్నర సంవత్సరాలు అంటూ ఎప్పుడూ నిర్ణయించలేదు. అది సరైంది కూడా కాదు. ఏ నిర్ణయం తీసుకున్నా దానికి మేము కట్టుబడి ఉండాలని హైకమాండ్ చెప్పింది. మాది హైకమాండ్ పార్టీ అని మల్లికార్జున ఖర్గే కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. వారు ఏం చెప్పినా మేం దాన్ని అనుసరించాలి. నేనూ అదే చేస్తున్నా. డీకే శివకుమార్ కూడా దాన్నే అనుసరిస్తారు' అంటూ సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు.కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై ప్రతిష్టంభణ కొనసాగుతోంది. కర్ణాటకలో నాయకత్వ



మార్పు ఉండదని, తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని స్వయంగా సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ దీనిపై చర్చ మాత్రం ఆగడం లేదు. పలువురు ఎమ్మెల్యేలు బహిరంగంగానే సీఎం మార్పును కోరుకుంటూ కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు డీకే శివకుమార్‌కే ఉందంటూ ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత ఒకరు మీడియా ముందుకొచ్చి చెబుతుండటంతో కర్ణాటక రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు రిమాండ్

%మల్కాజ్‌గిరి: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్ష ఎన్నికలో అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఆయన్ను అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది.

శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది.



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఢిల్లీకి సిట్ అధికారులు..

హైదరాబాద్, జులై 10: ఫోన్ ట్యాపింగ్ కేసులో ( కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్



అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును () సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదు సార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును విచారించింది సిట్. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా అధికారుల సహనాన్ని పరీక్షించారు ఎస్ఐబీ మాజీ చీఫ్. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు (గురువారం) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు సిట్ అధికారులు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు.

అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో.. సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

## కల్లులో ఆల్ప్రాజోలం.. పలు దుకాణాల లైసెన్స్ రద్దు

హైదరాబాద్: నగరంలోని కూకట్‌పల్లి పరిధిలో జరిగిన కల్తీ కల్లు ఘటన నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఐదు బృందాలుగా ఏర్పడి వివిధ కల్లు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి.. నారాయణగూడలోని ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించారు. కొన్ని దుకాణాల్లో ఆల్ప్రాజోలం మత్తుమందును కలిపి కల్లు కల్తీ చేసినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలు దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేసినట్లు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.



## కలకలం రేపుతోన్న సంజయ్ గాంధీ ఫ్లాష్‌బ్యాక్ పోస్ట్

: కాంగ్రెస్ నాయకత్వంతో తనకున్న విభేదాలను మరింత పెంచే అవకాశం ఉన్న మరో చర్యకు ఉపక్రమించారు ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్. 1975లో ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిపై ఒక వ్యాసం రాసిన ఆయన, అత్యవసర పరిస్థితి సమయంలో జరిగిన అతిక్రమణలను, వాటి నుండి మనం నేర్చుకోవలసిన పాఠాలు అంటూ తన అభిప్రాయాల్ని సదరు వ్యాసంలో వ్యక్తపరిచారు. అంతేకాదు, ఆ అతిక్రమణలను ఎలా తక్కువగా చూపించారో కూడా థరూర్ ఎత్తి చూపారు. ఇది తన పార్టీ సహచరులను లక్ష్యంగా చేసుకునేదిగా ఉండటం కాంగ్రెస్ పార్టీలో మరింత కలవర పాటుకు కారణమవుతోంది.

ఇలా ఉండగా, 2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్ 25 – అత్యవసర పరిస్థితి ప్రకటించిన రోజును 'సంవిధాన్ హత్య దివస్'గా పాటించడం ప్రారంభించారు. అంతేకాదు, ఈ ఏడాది ఆ రోజుకు మరింత ప్రాచుర్యం దక్కేలా మోదీ సర్కారు కార్యక్రమాలు కూడా చేపట్టింది. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తన హయాంలో దేశ వ్యాప్తంగా ప్రకటించిన అత్యవసరపరిస్థితి.. ఆ క్రమంలో జరిగిన అరాచకాలను భావి భారతావనికి చాటిచెప్పాలని చూస్తోంది మోదీ సర్కారు. అయితే, ఇప్పుడు ఇదే అంశం మీద స్వంత కాంగ్రెస్



పార్టీ ఎంపీ అయిన శశిథరూర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఏమాత్రం మింగుడు పడేవికావు. ఇప్పటికే మోదీ సర్కారుకు మద్దతు తెలుపుతున్నారంటూ శశిథరూర్ మీద కాంగ్రెస్ హై కమాండ్ గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే.

ఒక వైపు బీజేపీ చేస్తున్న జూన్ 25 అత్యవసర పరిస్థితి ప్రచారాన్ని కాంగ్రెస్ తిప్పికొట్టే ప్రయత్నాలు చేస్తోంది. అది 'అప్రకటిత అత్యవసర పరిస్థితి' అంటూ కవర్ చేసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సాక్షాత్తూ ఆ పార్టీ సీనియర్ నేత అయిన శశిథరూర్ అదే అంశంపై కాంగ్రెస్ పార్టీని ఇరుకునపెట్టేలా మాట్లాడుతుండటం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది.

## ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్ న్యూస్



న్యూఢిల్లీ, జులై 10: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఇచ్చే నివేదిక ఆధారంగా ఉద్యోగుల జీతాలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఒక చర్చ సాగుతోంది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 నుంచి 34 శాతం జీతాలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని వేతన సంఘం ఈ మేరకు సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ పెంచిన జీతాలు 2026 జనవరి నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది.ఈ 8వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం వేతనాలు పెంచినట్లయితే.. దాదాపు 11 మిలియన్ల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఇదిలాఉంటే.. ప్రతి పదేళ్లకు ఒకసారి వేతన సంఘాన్ని కేంద్రం నియమిస్తున్న సంగతి తెలిసిందే. 2016లో మోదీ సర్కార్ 7వ వేతన సంఘాన్ని నియమించింది. అప్పుడు అత్యల్పంగా 14 శాతం మేర జీతాలను పెంచారు. మళ్లీ ఈ ఏడాది 8వ వేతన సంఘాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ సంఘం సిఫారసు మేరకు ఉద్యోగుల వేతనాలను పెంచనున్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN


## బ్రిక్స్ పై అగ్రరాజ్యం అక్కసు

బ్రిక్స్ దేశాలపై ఇప్పటికే ట్రంప్ కన్నెర్రచేశారు. అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలపై 10శాతం అదనపు సుంకం తప్పదంటున్నారు. అయితే ట్రంప్ ఏకపక్ష టారిఫ్‌లను వ్యతిరేకించాయి బ్రిక్స్ దేశాలు. బ్రిక్స్ ప్రకటనపై భారత్ కూడా సంతకం చేసింది. రియో డిక్లరేషన్‌పై రియాక్షయిన ట్రంప్..బ్రిక్స్ దేశాలను వదిలేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు.కొన్ని దేశాల పెడధోరణులను బ్రిక్స్ వేదికగా దునుమాడటంలో భారత్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుంది. ఈసారీ అదే సాంప్రదాయం కొనసాగింది. బ్రెజిల్ రాజధాని రియోడీ జనిరోలో జరిగిన సదస్సులో దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడంలోనూ, ఉగ్రవాదంపై గోడమీది పిల్లివాటం ప్రదర్శిస్తున్న పలుదేశాల వైఖరిని తూర్పారబట్టడంలోనూ భారత ప్రధాని ఏమాత్రం వెనుకాడలేదు సరికదా, ఈసారి అంతర్జాతీయ సంస్థలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను సైతం కడిగి పారేశారు. రెండు అగ్రదేశాల ప్రతినిధులు.. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గైర్హాజరైన ఈ సదస్సును ముందుకు నడిపించడంలో ఆతిథ్య దేశం బ్రెజిల్‌తో కలిసి భారత్ కీలకపాత్ర పోషించింది. భద్రతామండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వంటి అంతర్జాతీయ సంస్థలు తమను తాము సంస్కరించుకోవలసిన ఆవశ్యకతను ప్రధాని చాటిచెబుతూ, 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20వ శతాబ్దపు టైప్ రైటర్లతో నడపలేమని చురకలంటించారు.బ్రిక్స్ కూటమిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి నోరు పారేసుకున్నారు. అమెరికాను ఇబ్బంది పెట్టడానికి, డాలరును దెబ్బకొట్టడానికే బ్రిక్స్ ఏర్పాటైందని ఆయన మండిపడ్డారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలపై 10శాతం సుంకాలను విధిస్తామని ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చారు. 'వారు ఆటలాడటానికి ప్రయత్నిస్తే నేనూ ఆడతా. ఎవరైనా బ్రిక్స్‌లో ఉంటే వారిపై 10శాతం సుంకాలు తప్పవు. బ్రిక్స్ ఇప్పటికే చీలిపోయింది. ఒకరిద్దరు మాత్రమే బ్రిక్స్‌లో ఉన్నారు. వాస్తవానికి బ్రిక్స్‌తో పెద్ద ముప్పేమీ లేదు. కానీ వారు డాలరును ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా అనుమానం కలుగుతోంది. డాలర్ విలువను కోల్పోవడానికి సిద్ధంగా లేం. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇప్పటికీ అందని ద్రాక్షగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులమందికి ఆయా సంస్థల్లో ప్రాతినిధ్యం లభించడం లేదని మండిపడ్డారు. దక్షిణార్ధ గోళానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వలేని సంస్థలు సిమ్ కార్డు ఉండీ నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్లవంటివేనని ఎద్దేవా చేశారు. ఇదే సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జరిగిన సమావేశంలో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని నేరుగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని, దానివల్ల నష్టపోయేవారినీ ఒకే గాటన కట్టకూడదని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఖండించడం ఆహ్వానించదగిన పరిణామం. రియో డీ జనీరో వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతుండగానే అగ్రరాజ్యాధినేత అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చే బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం పన్నులు విధిస్తామంటూ బెదిరింపులకు దిగడం ఆయన తెంపరితనానికి అద్దం పడుతోంది. బ్రిక్స్ దేశాలపై అమెరికాకు ఏనాటినుంచో కడుపుమంట ఉంది. సుమారు పాతికేళ్ల క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో 'బ్రిక్'గా ఏర్పడిన ఈ కూటమి ఇంతై, వటుడింతై అన్న రీతిలో అంతకంతకూ విస్తరిస్తోంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో 'బ్రిక్స్'గా పేరుమార్చుకున్న ఈ కూటమి ఇటీవలే ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకూ చోటు కల్పించింది. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని గమనించిన మరో 20కి పైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి.బ్రిక్స్‌ను పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెరదించేందుకు ఏర్పడిన కూటమిగా అమెరికా, ఇతర ఐరోపా దేశాలూ భావిస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో చైనా, భారత్ ప్రాబల్యం పెరగడాన్ని అగ్రరాజ్యం జీర్ణించుకోలేకపోతోంది. డాలర్ పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న బ్రిక్స్ దేశాల అభిమతాన్ని తప్పుపడుతోంది. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామంటూ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు ఈ కోణంలోంచి అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 46 శాతానికి బ్రిక్స్ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం వాటాను, చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటాను కలిగి ఉన్న బ్రిక్స్ కూటమిపై పాశ్చాత్య దేశాలు ఎంతోకాలంగా తృణీకార ధోరణి కనబరుస్తున్నాయి. జి7 దేశాలు అమెరికాకు సానుకూలంగా ఉంటే, బ్రిక్స్ మాత్రం ఎటువైపూ ఒరగకుండా, తనదైన రీతిలో స్వతంత్ర ప్రతిపత్తితో ముందుకు సాగుతుండటం అగ్రరాజ్యానికి సైతం మింగుడుపటడం లేదు.బ్రిక్స్ కూటమిలో ఉన్నంతమాత్రాన అమెరికాకు తాను వ్యతిరేకం కాదని తెలియజెప్పేందుకు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలసి భారత్ క్వాడ్ కూటమిగా ఏర్పడిందన్నది గమనార్హం. బ్రిక్స్ కూటమి పాశ్చాత్య దేశాలకు అసూయ పుట్టించేదిగా ఉన్నా, ఈ కూటమి మేడిపండును తలపిస్తోందన్న సంగతిని విస్మరించకూడదు. కూటమిలోని సభ్యత్వ దేశాల మధ్య ఎన్నో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనా భారత్ మధ్య నెలకొని ఉన్న సరిహద్దు వివాదాల వంటివి కూటమి ఐక్యతకు తూట్లు పొడుస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకుని, ఆర్థిక, వ్యాపార బంధాలను బలపరచుకుంటే వర్ధమాన దేశాలకు చేయూతనిచ్చేందుకు ఆస్కారం కలుగుతుంది.

# బాబు అదిరిపోయే స్కెచ్

విజయవాడ, జూలై 10

ఏపీలో కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు. అందుకే చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. ఇప్పుడు తెలుగుదేశం విపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ఇన్చార్జిల నియామకం పై దృష్టి పెట్టింది. 11చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడంతో అక్కడ టిడిపి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేయాలని చూస్తోంది. ఇంకోవైపు జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. అయితే ఇక్కడ ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలపై దూకుడు ప్రదర్శించకుండా.. సమన్వయంతో వ్యవహరించే వారికి ఇన్చార్జులుగా నియమించాలని చూస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాలు తీసుకుంటోంది.జనసేన తో పాటు బిజెపి గెలిచిన చోట్ల వైసిపి క్యాడర్ పెద్ద ఎత్తున చేరింది. అయితే వారితో ఎన్నికల సమయంలో ఇబ్బందులు తప్పవు. అందుకే క్షేత్రస్థాయిలో బలమున్న టిడిపి క్యాడర్ను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే టిడిపి అధినేత చంద్రబాబు మంచి ఆలోచన చేశారు. అక్కడ జనసేన, బిజెపి ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే వారికి ఇంచార్జ్ పదవులు కట్టబెట్టనున్నారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో వర్మ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే అదే నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం పెద్ద ఎత్తున జనసేనలో చేరింది. వారు అప్పటి సీన్ క్రియేట్ చేసుకున్నారు. దానినే ప్రశ్నిస్తున్నారు వర్మ. అయితే అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్. అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకే ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే.. సమర్ధవంతమైన నేతలకి అక్కడ బాధ్యతలు అప్పగించాలని ఒక



నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.ప్రధానంగా జనసేన ఉభయగోదావరి తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా విజయం సాధించింది. ఆయా చోట్ల తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. దానిని కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి ఉత్తమం. జనసేన తో పాటు బిజెపికి సీట్లు కేటాయించే నియోజకవర్గాల్లో టిడిపి కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. అది పవన్ కళ్యాణ్ తో పాటు బిజెపి నాయకత్వానికి తెలుసు. అందుకే చంద్రబాబు ఆ రెండు పార్టీల నాయకత్వాలతో ఆలోచన చేస్తున్నారు. టిడిపి ఇన్చార్జ్ ల నియామకంపై కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల.. వారి సిఫారసు తోనే టిడిపి ఇన్చార్జిలను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.మూడు పార్టీల మధ్య సమన్వయ లోపంతో రాజకీయంగా లబ్ధి పొందాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి వ్యూహంతో ఉంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది నేతలు కూటమి పార్టీల వైపు వెళ్లారు. వారు వచ్చే ఎన్నికల నాటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని ఒక అంచనాలు ఉన్నాయి. పేరుకే వారి కూటమి పార్టీలో చేరారు కానీ.. అక్కడ విభేదాలు సృష్టించేందుకు వెళ్లారని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి వారి విషయాన్ని ముందే గ్రహించారు సీఎం చంద్రబాబు. వారిని వలస పక్షులతో పోల్చారు. అందుకే ఇప్పుడు టిడిపి ఇన్చార్జిల నియామకంలో.. ఆ రెండు పార్టీల అభిప్రాయాలను తీసుకొనున్నారు. మూడు పార్టీల శ్రేణుల మధ్య సమన్వయ సాధనకు.. ఎటువంటి లోపాలు తలెత్తకుండా ద్వితీయ శ్రేణి నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# వేమిరెడ్డికి కలిసి రాని రాజకీయాలు

నెల్లూరు, జూలై 10,

నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. ఆయన రాజకీయాల్లోకి రాకముందు నుంచి స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు జిల్లాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ఆరోగ్యం విషయంలో కూడా ప్రజలకు అండగా నిలిచే కుటుంబంగా పేరు తెచ్చుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు, చేసిన పనులు ఆయనకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే బద్నాం అవుతుంది. రాజకీయాల్లోకి వస్తే అంతే. ఎంత సేవ చేసినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వేమిరెడ్డి కాదు.. ఎంతటి వారికైనా విమర్శలు తప్పవు.అలాంటి పరిస్థితుల్లోనే ప్రస్తుతం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఉంది. రాజకీయాల్లోకి రాకముందు నెల్లూరు జిల్లాకు మాత్రమే వీరు సుపరిచితం. ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం, చేయి చాచిన వారికి లేదనకుండా గుప్త దానాలు చేయడం వేమిరెడ్డి కుటుంబానికి అలవాటు. అలాంటిది సహజంగానే డబ్బు ఎక్కువై, సేవా నిరతితో జనానికి దగ్గర కావడంతో రాజకీయాల్లోకి రావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్ష తొలుత వైసీపీ నెరవేర్చింది. ఆర్థికంగా బలవంతుడైన, సామాజికవర్గంగా శక్తివంతుడైన వేమిరెడ్డిని తొలుత వైసీపీ గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా చేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందుకు వేమిరెడ్డికి రాజకీయాలపై మరింత మక్కువ పెరిగింది.నెల్లూరు జిల్లాపై తన దైన ముద్ర ఉండాలని, తాను శాసించాలని భావించారు. అందుకే కొన్ని సీట్లు ఆశించారు. కానీ జగన్ మాత్రం అందుకు అంగీకరించలేదు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లారు. నిజానికి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బలమైన నేత టీడీపీ నేత ఎవరూ లేరు. నెల్లూరు జిల్లా వైసీపీ?కి కంచుకోట కావడంతో ఆ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవడం కష్టంగా మారింది. 2024 ఎన్నికలకు ముందు వరకూ నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా సోమిరెడ్డి



చంద్రమోహన్ రెడ్డిని పార్టీ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తాను మరోసారి సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పడంతో పార్లమెంటు అభ్యర్థి కోసం టీడీపీకి పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి రాక పార్టీకి ప్లస్ అయింది.టీడీపీలోకి వస్తూనే తాను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడిగా పోటీ చేశారు. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ సూపర్ విక్టరీని సాధించింది. ఇద్దరూ గెలిచారు. అప్పటి నుంచి వేమిరెడ్డి కుటుంబంపై వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లే కుటుంబం వీధిలోకి రావడానికి రాజకీయాలే కారణమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఉంటే ప్రత్యర్థులు వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడరు. రాజకీయాలు ఒక బురద అని తెలిసి కూడా అందులో కాలు మోపడమే వేమిరెడ్డి కుటుంబం చేసిన తప్పులా కనిపిస్తుంది. మరి ఆ బురదను కడుక్కోవాలే తప్ప మరేమీ చేయలేని పరిస్థితి ఎవరికైనా ఉంటుంది.

## మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనుల వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతిజిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరు శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆ ఒక్క నియోజకవర్గమేనా

విజయవాడ, జూలై 10,

కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయింది. గత ఎన్నికల్లో జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో పోటీ చేసి విజయం సాధించింది. అయితే జనసేన అధినేతగా పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు ఆయా నియోజకవర్గాల్లో పర్యటించి వచ్చారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కూటమిలోని ఇతర పార్టీల అభ్యర్థుల తరుపున కూడా ప్రచారం చేసినప్పటికీ తన పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎన్నికలకు ముందు పర్యటించిన జగన్ కనీసం గెలిచి ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ నియోజకవర్గాలకు వెళ్లడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 21 శాసనసభ నియోజకవర్గాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉంటే కనీసం అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కల్యాణ్ కు తీరికలేదా? అని ప్రశ్నిస్తున్నారు. తాము ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాల్లో అధికారులు తమ మాట వినడం లేదని, అక్కడ టీడీపీ ఇన్ ఛార్జుల మాటే చెల్లుబాటు అవుతుందని, తమను అధికారంలో ఉన్న వారిగా అధికారులు కూడా పరిగణించడం లేదని ఎమ్మెల్యేలు మొత్తుకుంటున్నా అటు వైపు జనసేనాని చూడకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. కనీసం హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు సాధించిన తన విజయానికి కారణమైన నియోజకవర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు కూడా పవన్ కల్యాణ్ సమయాన్ని వెచ్చించకపోవడంపై నేతలు నిరాశ చెందుతున్నారు. స్థానిక కార్యకర్తలు కూడా పవన్ కల్యాణ్ ను ఎప్పుడు నియోజకవర్గానికి తీసుకువస్తారని ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో తమ నియోజకవర్గాల్లో పేరుకుపోయిన సమస్యలను చెప్పుకుందామంటే పవన్ కల్యాణ్ కనీసం ఇటు వైపు చూడకపోవడమేంటన్నది ఎమ్మెల్యేలు కూడా నిరాశ చెందుతున్నారు. పవన్ కల్యాణ్ తమ నియోజకవర్గానికి ఒకసారి వచ్చి ప్రజలతో కలిసి బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా వివరిస్తే బాగుంటుందని చెబుతున్నారు. ప్రజల్లో పవన్ కల్యాణ్ నోటి ద్వారా వచ్చే మాటలకు ఎక్కువ విశ్వసనీయత ఉంటుందని, తాము మరోసారి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, మరొకసారి ఈ నియోజకవర్గం నుంచి గెలవాలన్నా పవన్ పర్యటనలను నియోజకవర్గాల్లో చేయాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. షూటింగ్ లవల్లనేనంటూ అసలు తాను ప్రాతినిధ్యం వహించిన పిఠాపురం నియోజకవర్గానికే పవన్ కల్యాణ్ చుట్టపు చూపుగా వచ్చిపోతున్నారని, ఇక 20 నియోజకవర్గాల్లో ఎలా పర్యటిస్తారని కొందరు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన ఆయన గతంలో అంగీకరించిన సినిమాల షూటింగ్ ల కారణంగా వాయిదా పడుతూ వస్తుందని, త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించడానికి ప్లాన్ చే?స్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయినాసరే ఏడాదయినా ఓటేసిన తమను పట్టించుకోలేదన్న ఆవేదనలో ప్రజలు ఉన్నారని, పవన్ కల్యాణ్ కనీసం వారానికి ఒక నియోజకవర్గంలోనయినా పర్యటించాలని జనసేన ఎమ్మెల్యేలు కోరుతున్నారు. మరి పవన్ పర్యటనలు ఇకమీదైనా ఉంటాయా? లేదా? అన్నదితేలాల్సి ఉంది.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యా ప్రగతి

రాయచోటి, జూలై 10:

పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్యా ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశము 2.0 కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు పాఠశాల వైపు అడుగులు వేసినప్పుడు సహవాసం అభ్యాసం మధ్య బంధం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల అభ్యాసం, ప్రవర్తనల గురించి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు.

## ఆ చిన్నారి వీడియో వైరల్

జైపూర్, జూలై 10,

రాజస్థాన్‌లోని సీకార్ జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె నేతాజీ మీరు ఎంజాయ్ చేయండి? మేమూ మీతోనే ఉన్నాం అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. బ్యాగ్ పట్టుకొని నీటిలో నడుస్తూ.. తన గ్రామ అభివృద్ధిపై అసహనం వ్యక్తం చేసింది. చెత్త రహదారులు, తాగునీటి కష్టాలు, విద్యుత్ అంతరాయం, పాఠశాలల్లో లోపాలు వంటి పలు కీలక సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించింది.రాజస్థాన్‌లోని సికార్ జిల్లా లక్ష్మణ్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గడోడా గ్రామంలో వర్షం తర్వాత నీరు నిలిచిపోవడంతో గ్రామస్తుల పరిస్థితి అస్తవ్యస్థంగా మారింది. ఈ సమస్యను హైలైట్ చేసే వీడియో సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతోంది. దీనిలో గ్రామంలోని పాఠశాల విద్యార్థిని శివాని వరద నీటిలో వెళ్తూ స్థానిక నాయకులపై విమర్శలు గుప్పించింది.ఈ గ్రామం రాజస్థాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌గఢ్ నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గోవింద్ సింగ్ దోతసార నియోజకవర్గంలో ఉంది. వీడియోలో శివాని గ్రామం దయనీయ పరిస్థితిని వివరించింది. నాయకుల అభివృద్ధి వాగ్దానాలు, తప్పుడు వాదనలను బహిర్గతం చేసింది.శివాని తన వీడియోలో గ్రామం దయనీయ పరిస్థితిని వివరిస్తూ, ఇది మాకు వాగ్దానం చేసిన అభివృద్ధి అని చెప్పింది. కొద్దిపాటి వర్షానికే మా గ్రామం నదిగా మారుతుందంటూ నాయకుల నిర్లక్ష్యంపై శివాని వ్యంగ్య స్వరంలో ప్రశ్నలు లేవనెత్తింది.

## పెరిగిన ఏనుగుల సంచారం అన్నమయ్య కాలిబాటకు బ్రేక్

తిరుపతిఏనుగుల బెడద తీవ్రం కావడంతో అన్నమయ్య కాలిబాట కు బ్రేక్ పడింది. శివరాత్రి సందర్భంగా గుండాల కొన వద్ద ముగ్గురు భక్తులను ఏనుగులు తొక్కి చంపిన ఘటనతో అధికారులు ముందు జాగ్రత చర్యలు తీసుకున్నారు. కడప జిల్లా కమలాపురం నుంచి 1000 మంది గోవింద భక్తులు పాదయాత్రగా 6 వ తేదీ న ప్రారంభించి గురువారం ఉదయం కుక్కలదొడ్డి వద్ద రాగా ఫారెస్ట్, పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. తిరుమల వెళ్ళాలంటే అలిపిరి మార్గము ద్వారా వెళ్ళాలని సూచించారు.

## దాడికి నాకు ఎలాంటి సంబధం లేదు మాజీ మంత్రి నారాయణ స్వామి

చిత్తూరు జూలై 10 వైఎస్ జగన్ బంగారుపాళ్యం పర్యటనలో ఓ విలేకరిపై జరిగిన దాడి మీద మాజీ మంత్రి నారాయణ స్వామి వివరణ ఇచ్చారు. 'ఈ ఘటనకు నాకు ఎలాంటి సంబంధం లేదు. మంత్రి లోకేశ్ నిజనిజాలు తెలుసుకోకుండా స్పందించడం పద్ధతి కాదు. నా జీవితంలో ఎప్పుడూ ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేయలేదు. హామీలు అమలు చేయాలని ప్రశ్నించడం తప్పా? అనవసర కేసుల్లో నన్ను, చిత్తూరు ఇన్చార్జ్ విజయనందరెడ్డిని ఇరికించడం సరికాదు' అంటూ ఆయన వీడియో విడుదల చేశారు.

## పెరిగిన ఏనుగుల సంచారం అన్నమయ్య కాలిబాటకు బ్రేక్

తిరుపతి జూలై 10 ఏనుగుల బెడద తీవ్రం కావడంతో అన్నమయ్య కాలిబాట కు బ్రేక్ పడింది. శివరాత్రి సందర్భంగా గుండాల కొన వద్ద ముగ్గురు భక్తులను ఏనుగులు తొక్కి చంపిన ఘటనతో అధికారులు ముందు జాగ్రత చర్యలు తీసుకున్నారు. కడప జిల్లా కమలాపురం నుంచి 1000 మంది గోవింద భక్తులు పాదయాత్రగా 6 వ తేదీ న ప్రారంభించి గురువారం ఉదయం కుక్కలదొడ్డి వద్ద రాగా ఫారెస్ట్, పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. తిరుమల వెళ్ళాలంటే అలిపిరి మార్గము ద్వారా వెళ్ళాలని సూచించారు.

## దాడికి నాకు ఎలాంటి సంబధం లేదు మాజీ మంత్రి నారాయణ స్వామి

చిత్తూరు జూలై 10 వైఎస్ జగన్ బంగారుపాళ్యం పర్యటనలో ఓ విలేకరిపై జరిగిన దాడి మీద మాజీ మంత్రి నారాయణ స్వామి వివరణ ఇచ్చారు. 'ఈ ఘటనకు నాకు ఎలాంటి సంబంధం లేదు. మంత్రి లోకేశ్ నిజనిజాలు తెలుసుకోకుండా స్పందించడం పద్ధతి కాదు. నా జీవితంలో ఎప్పుడూ ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేయలేదు. హామీలు అమలు చేయాలని ప్రశ్నించడం తప్పా? అనవసర కేసుల్లో నన్ను, చిత్తూరు ఇన్చార్జ్ విజయనందరెడ్డిని ఇరికించడం సరికాదు' అంటూ ఆయన వీడియో విడుదల చేశారు.

## ఏలూరు లో భారీ అగ్ని ప్రమాదం

ఏలూరుఏలూరు వన్ టౌన్ పరిధి వంగాయగూడెం క్యాన్సర్ హాస్పిటల్ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది, పరుపులు తయారు చేసే గోడౌన్ లో అగ్ని ప్రమాదం సంభవించి మంటలు భారీగా ఎగసిపడ్డాయి. ఈ నేపథ్యంలో మంటలు భారీగా పొగ కమ్మేసింది. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు.

## వ్యక్తి ఆత్మహత్య.. కుటుంబ కలహాలే కారణమని అనుమానం

ఏలూరుగుర్తుతెలియని కారణాలతో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ ఘటన ఏలూరు తూర్పు వీధిలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. తూర్పు వీధికి చెందిన తేరా రఘు భార్యతో కలిసి గత కొద్దిరోజులుగా హైదరాబాదులో ఉంటూ కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. హఠాత్తుగా గురువారం ఉదయం ఏలూరుకువచ్చి తన సొంత ఇంటి వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యాభర్తల మధ్య గొడవలే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

==========================లీలీ

# జగన్ పర్యటనలు ఎలా మారుతున్నాయి...

తిరుపతి జూలై 10,

వైసీపీ అధినేత జగన్ పర్యటనలు అంటేనే టెన్షన్ మధ్య సాగుతున్నాయి. నిజానికి ఇది కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు స్థానిక పోలీసులకు కూడా తలనొప్పిగా తయారయింది. జగన్ జిల్లాలకు వస్తున్నారంటే పోలీసులతో పాటు సిబ్బంది కూడా భయపడిపోతున్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని హెచ్చరికలుచేసినా బేఖాతరు చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ వివిధ వర్గాల సమస్యలపై జిల్లాలను పర్యటిస్తున్నారు. అయితే ఆయన పర్యటనలు వరసగా వివాదం అవుతుండటం, ఏదో ఒక అనుకోని ఘటనలు జరుగుతుండటంతో శాంతిభద్రతల సమస్యగా మారుతుంది. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జరగాల్సిన నష్టం రిగిపోతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి సమస్యలను అడ్రస్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అధికారంలో ఉన్నప్పుడు కనపడని సమస్యలు అధికారం లేనప్పుడు కనిపిస్తాయి. అది చంద్రబాబుకు అయినా.. జగన్ కు అయినా అంతే. కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఏ మాత్రం అవకాశం ఉన్నా వెంటనే ప్రతిపక్ష నేతలు అక్కడకు వెళ్లి పరామర్శించి తాము ఉన్నామని ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తారు. నిజానికి ప్రతిపక్ష నేతలు ఎవరు ఎన్ని పర్యటనలు చేసినా ఆ సమస్యలు పరిష్కారం కావు. అధికారంలో ఉన్న పార్టీ మాత్రమే సమస్యలను పరిష్కరించేందుకు అవకాశముంటుంది. అది గిట్టుబాటు ధరలైనా? మరొకటైనా పవర్ లో ఉన్న పార్టీ స్పందిస్తేనే అనుకూలమైన నిర్ణయం వస్తుంది అది తెలిసినా ప్రజలు మాత్రం ప్రతిపక్ష నేతలు తమ వద్దకు వస్తే బాహ్య ప్రపంచానికి తెలుస్తుందని నమ్ముతారు. ఉదాహరణకు మిర్చి రైతుల సమస్యలపై గిట్టుబాటు ధరలు రావడం లేదని జగన్ గుంటూరు పర్యటనలు చేశారు. తర్వాత కొంత అధికార పార్టీలో హడావిడి కనిపించింది. ఆ సమస్య మళ్లీ ఇక కనిపించలేదు. ఇక పొగాకు కు మద్దతు ధర కల్పించాలంటూ రైతులు ఇబ్బందులు పడుతుండటంతో జగన్ పొదిల పర్యటన చేపట్టారు. తర్వాత కేంద్ర మంత్రి వచ్చి పొగాకు బోర్డును సందర్శించి వెళ్లారు. తర్వాత ఆ సమస్య పరిష్కారం అయిందో లేదో తెలియదు. ఇప్పుడు జగన్ బంగారు పాళ్యం పర్యటనలోనూ మామిడి రైతులు పరామర్శించారు. అయితే ఇది కూడా నాలుగు రోజుల తర్వాత అంతే. కానీ జగన్ పర్యటనల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్యకర్తలు భారీగా తరలి వస్తుండటంతో పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు.

పొదిలి పర్యటనలో టీడీపీ కార్యకర్తలకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో ఒక వ్యక్తి మరణించడం కలకలం రేపింది. దీనిపై జగన్ తో పాటు పలువురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈరోజు తాజాగా బంగారుపాళ్యం ఘటనలో కార్యకర్తలు పోలీసుల లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడ్డారు. జగన్ పర్యటనలు కొన్ని రోజుల ముందు హైటెన్షన్ మధ్య కొనసాగుతుండటంతో పోలీసులకు తలనొప్పిగా తయారయ్యాయి. అలాగని పర్యటనలకు అడ్డు చెప్పలేరు. నిబంధనలు పెట్టినా అమలు కావు. మరి మరో నాలుగేళ్లు ఇలాగే కొనసాగాల్సిందేనా? అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

జగన్ ది విధ్వంస యాత్రే : అచ్చెన్నాయుడు

జగన్ పర్యటన సినిమాసెట్టింగ్ మాదిరిగాఉందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేని సమస్యను సృష్టించేందుకు జగన్ పర్యటనలు చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాల్లో 99 శాతం మామిడి కొనుగోళ్లు పూర్తయ్యాయన్న అచ్చెన్నాయుడు పరిష్కారం కోసం కాదు..ప్రచారం కోసమే వాళ్ల ఆరాటమని, జనసమీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. డబ్బులు ఖర్చు పెట్టి మరీ జనాలను తీసుకొస్తున్నారని అన్నారు. ఆరు కిలోమీటర్ల దూరంలో హెలిప్యాడ్‌కు అనుమతి కావాలన్నారని, వంద మీటర్ల దూరంలో అనుమతి ఇస్తామంటే ఒప్పుకోరని తెలిపారు. హెలిప్యాడ్ దగ్గరకు వచ్చి విధ్వంసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. క్రిమినల్ ఆలోచనలు, సెట్టింగ్‌లతోనే ఇలాంటి కార్యక్రమాలు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ నేతకు చెందిన పొలంలో పండిన మామిడి పండ్లను తెచ్చి రోడ్లపైకి పోసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు నటించారని, జగన్ విపక్షంలో ఉండి కూడా విధ్వంసాన్ని సృష్టించేలా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

ప్రతి చోట బలప్రదర్శనే

సత్యసాయి, పల్నాడు జిల్లాల్లో ఎదురైన పరిణామాలు దృష్ట్యా చిత్తూరు పోలీసులు ముందుగానే ఆంక్షలు విధించారు. పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో అపశృతులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. సింగయ్య అనే వృద్ధుడు జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు కింద పడి చనిపోయాడు. మరో ఇద్దరూ జగన్మోహన్ రెడ్డి



కాన్వాయ్ మూలంగా చనిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే ఇప్పుడు మామిడి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ జగన్మోహన్ రెడ్డి నేరుగా వారిని పరామర్శించేందుకు బయలుదేరారు. అయితే సీజన్ దాటిన తర్వాత పరామర్శ ఏమిటన్న విమర్శ వినిపిస్తోంది. కేవలం ఇది రాజకీయ కోణంలో చేస్తున్న పర్యటనగా మిగతా రాజకీయ పక్షాలు అభివర్ణిస్తున్నాయి. కానీ జగన్ ఇవేవీ పట్టించుకోలేదు.మరోవైపు నిన్ననే చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జగన్ పర్యటనలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అలా నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు. కానీ కనీస స్థాయిలో కూడా వైసిపి నేతలు దీనిని పట్టించుకోలేదు. భారీగా జన సమీకరణ చేశారు. అడుగడుగునా ఆంక్షలు అధిగమించారు. బంగారుపాళ్యంలోని మార్కెట్ యార్డులో 500 మందికి మించి ఉండకూడదని పోలీసులు తేల్చి చెప్పారు. కానీ వేలాది మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుగానే మార్కెట్ యార్డులోకి చొచ్చుకొచ్చాయి. మరోవైపు భారీగా జన సమీకరణ నడుమ కాన్వాయ్ నడుస్తుండగా.. విజయానంద రెడ్డి అనే వైసీపీ నేత కింద పడిపోయారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రసన్నకుమార్ రెడ్డిపై వరుస కేసులు

నెల్లూరు, జూలై 10

కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదైంది. మరోవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సైతం ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మహిళా సమాజం తరపున వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి సంఘీభావం తెలిపారు. మహిళలను కించపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భువనేశ్వరి కోరారు.నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదైంది. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా నెల్లూరు జిల్లా కోవూరు పోలీసులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. త్వరలోనే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేసే అవకాశం ఉందికోవూరు నియోజకవర్గంలోని పడుగుపాడులో జరిగిన వైసీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అనంతరం సోమవారం రాత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై కొంతమంది దాడి చేశారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై కొందరు మూకుమ్మడిగా దాడి చేసి కారు, ఇంట్లోని ఫర్నిచర్, కుర్చీలను విరగ్గొట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ మహిళా కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేశారు. తాజాగా ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా కోవూరు పోలీసులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మీద కేసు నమోదు చేశారు. త్వరలోనే విచారణకు పిలిచే అవకాశం ఉంది.నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి.. నారా భువనేశ్వరి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు." కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిపై చేసిన అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ కఠినమైన సమయంలో ప్రశాంతి రెడ్డి గారికి సంఘీభావం ప్రకటిస్తున్నాను. మహిళల వ్యక్తిత్వ హననం చేసే విధంగా వారు తరుచూ చేస్తున్న వ్యాఖ్యలు మహిళా సమాజంపై వారి అభిప్రాయాలు ఏంటో తెలియజేస్తున్నాయి. ఇలాంటి పోకడలను మహిళా లోకం ఎన్నటికీ క్షమించదు. “"రాజధాని రైతుల ఉద్యమ సమయంలో కావచ్చు, అమరావతి ప్రాంత మహిళలపై కావచ్చు. గతంలో ఇలాంటి దాడులు, వ్యాఖ్యలే చేశారు. అయితే స్త్రీలను ఇలాంటి పోకడల ద్వారా బలహీన పరచాలనే ప్రయత్నాలు ఫలించవు. నేటి తరం మహిళలు వీటిని తట్టుకుని మరింత దృఢంగా ముందుకు సాగుతారు అనడంలో సందేహం లేదు. అవమానకరమైన వ్యాఖ్యలు, ఆత్మగౌరవం దెబ్బతీసే చర్యలతో మహిళల విలువను, స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. స్త్రీలను గౌరవించే మన సంస్కృతిలో, దానిని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా అందరూ తిప్పికొట్టాలి. ఈరోజు, రేపు, ఎప్పుడైనా సరే, స్త్రీలను కించపరిచే, నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలను ఐక్యంగా ఎదిరించి మరింత బలంగా నిలబడదాం" అంటూ నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు

==================

# సచివాలయం దగ్గర స్మార్ట్ ఎంట్రీ...

విజయవాడ, జూలై 10,

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో టెక్నాలజీని మరింతగా పెంచుతున్నారు. అమరావతి సచివాలయంలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సరికొత్త విధానం తీసుకువస్తున్నారు. ఉద్యోగులు, సందర్శకులకు స్మార్ట్ కార్డులు, క్యూఆర్ కోడ్‌లు, ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్లను ప్రవేశపెడుతున్నారు. దీని ద్వారా ఎవరు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారనే వివరాలు నమోదవుతాయి. ఈ కొత్త టెక్నాలజీతో సచివాలయంలోకి అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని అరికట్టవచ్చు. ఇంతకీ ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో తెలుసా?ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి టెక్నాలజీని పాలనలో భాగం చేస్తున్నారు. రాజధాని అమరావతిలో ఉన్న సచివాలయంలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై సచివాలయానికి వచ్చే ఉద్యోగులు, సందర్శకులు, వాహనాలను స్మార్ట్ కార్డులు, క్యూఆర్ కోడ్ స్లిప్పులు, ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్ల ద్వారా అనుమతించనున్నారు.. సచివాలయం ప్రవేశ ద్వారం దగ్గర సెక్యూరిటీ రూంలో పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. వారంలో ఈ పనులు పూర్తి చేస్తారు.. ఇకపై సచివాలయంలోకి ఎవరు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారు అనే వివరాలను నమోదవుతాయి.అమరావతి సచివాలయానికి అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు వస్తుంటారు.. అలాగే సందర్శకులు కూడా వస్తారు. ఉద్యోగులు, అధికారులు, జర్నలిస్టులు ప్రభుత్వం ఇచ్చిన ఐడీ కార్డులను చూపించి లోపలికి వెళ్ళేవారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా మ్యాగ్నెటిక్ స్ట్రిప్ ఉన్న స్మార్ట్ కార్డులను ఇస్తోంది.. ఈ స్మార్ట్ కార్డును జస్ట్ అలా స్కాన్ చేయగానే గేట్లు ఆటోమేటిక్‌గా తెరుచుకుంటాయి.. ఎవరు లోపలికి వచ్చారు, ఎవరు బయటకు వెళ్లాలో వివరాలు నమోదవుతాయి.

ఇలా స్కాన్ చేసిన సమయంలో డేటా బేస్‌లోని వివరాతో గేట్లు తెరుచుకుంటాయి. ఈ మేరకు ఈ స్మార్ట్ కార్డుల వ్యవస్థ బాధ్యతను బెంగళూరుకు చెందిన 'సత్యాలజీ' అనే సంస్థకు అప్పగించారు.సచివాలయానికి వాహనాల్లో వచ్చే ఉద్యోగులకు, సిబ్బందికి ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్ ఇస్తారు. వాహనం ముందు ఈ స్టిక్కర్‌ను అతికించి.. గేటు దగ్గర ఉన్న స్కానర్ స్కాన్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.. అది స్కాన్ చేయగానే గేట్లు తెరుచుకుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఫాస్ట్‌ట్యాగ్ లాగా పనిచేస్తుంది. సచివాలయానికి వచ్చే ఉద్యోగుల వాహనాల నంబర్లను కూడా ఈ మేరకు డేటాబేస్‌లో నమోదు చేస్తారు. ఒకవేళ ఎవరైనా సందర్శకులు అమరావతి సచివాలయానికి వస్తే క్యూఆర్ కోడ్ (ప్రతి సందర్శకుడికి ఒక విజిటింగ్ ఐడీ వస్తుంది)ను వారి ఫోన్‌కు పంపిస్తారు. పేరు, వయసు, సమయం, తేదీ, ఎందుకు వచ్చారా వివరాలు కూడా ఉంటాయి. అక్కడ సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేసిన తర్వాత ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే గేటు తెరుచుకుంటుంది.అంతేకాదు అమరావతి సచివాలయానికి వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల వాహనాలకు ఫాస్ట్‌ట్యాగ్ లాగా ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్లు అంటిస్తారు. ఆ స్టిక్కర్లను అంటించుకున్న వాహనాలు గేటు దగ్గరకు రాగానే కెమెరాలు దానిపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లోపలికి అనుమతిస్తాయి. కారులో ఎవరు వచ్చారనేది కూడా సీసీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. దీంతో అనుమతి లేని వ్యక్తులు సచివాలయంలోకి ప్రవేశించలేరు. ఈ కొత్త విధానం వల్ల భద్రత లోపాలు ఉండవంటున్నారు అధికారులు

## ఏలూరు లో భారీ అగ్ని ప్రమాదం

ఏలూరు

ఏలూరు వన్ టౌన్ పరిధి వంగాయగూడెం క్యాన్సర్ హాస్పిటల్ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది, పరుపులు తయారు చేసే గోడౌన్ లో అగ్ని ప్రమాదం సంభవించి మంటలు భారీగా ఎగసిపడ్డాయి. ఈ నేపథ్యంలో మంటలు భారీగా పొగ కమ్మేసింది. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన కోడి పంచాయితీ

నల్లగొండ

నకిరేకల్ మండలం గొల్లగూడెంకు చెందిన గంగమ్మ అనే వృద్ధురాలికి పెంపుడు కోడి ఉంది. ఆ కోడి ప్రతిరోజు ఆరు బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంది. గంగమ్మ ఇంటి పక్కనే ఉన్న రాకేష్ ఇంట్లోని గడ్డివాము వద్ద గింజలు తినేది. అయితే తన గడ్డివాములో గంగమ్మ కోడి గింజలు తింటుందనే ఆగ్రహంతో రాకేష్ కర్రతో కొట్టడంతో కోడి కాళ్లు విరిగిపోయాయి. తన కోడి కాళ్లు విరగొట్టిన రాకేష్ పై కేసు నమోదు చేయాలంటూ గంగమ్మ బోరున విలపిస్తూ రాత్రి నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఇలాంటి గొడవలు సాధారణమే అంటూ కేసులు ఎందుకు..కోడికి ఎంత రేటో చెప్పు.. రాకేష్ తో డబ్బులు ఇప్పిస్తామని పోలీసులు చెప్పారు.

నా కళ్ళముందే నా కోడిని కర్రతో కొట్టి కాళ్లు విరగొట్టాడని.. నాకు డబ్బులు వద్దు ఏమి వద్దు రాకేష్ కు శిక్ష పడాల్సిందేనంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. నా కోడికి జరిగినట్లు ఊళ్లో ఏ కోడికి జరగకూడదు అని గంగమ్మ పోలీసులతో వాగ్వాదానికి దిగింది. గంగమ్మకు సర్ది చెప్పేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా వినలేదు. దీంతో చేసేది ఏమీ లేక నకిరేకల్ పోలీసులు.. గ్రామానికి వచ్చి పంచాయతీని పరిష్కరిస్తామని సర్ది చెప్పారు. ప్రస్తుతానికి ఇంటికి వెళ్లి కోడికి వైద్యం చేయించుకోమని చెప్పి గంగమ్మను ఇంటికి వంపించేశారు. ఈ కోడి పంచాయితీనీ ఎలా పరిష్కరించాలో అర్థం కాక పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన కోడి పంచాయితీ

నల్లగొండ నకిరేకల్ మండలం గొల్లగూడెంకు చెందిన గంగమ్మ అనే వృద్ధురాలికి పెంపుడు కోడి ఉంది. ఆ కోడి ప్రతిరోజు ఆరు బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంది. గంగమ్మ ఇంటి పక్కనే ఉన్న రాకేష్ ఇంట్లోని గడ్డివాము వద్ద గింజలు తినేది. అయితే తన గడ్డివాములో గంగమ్మ కోడి గింజలు తింటుందనే ఆగ్రహంతో రాకేష్ కర్రతో కొట్టడంతో కోడి కాళ్లు విరిగిపోయాయి. తన కోడి కాళ్లు విరగొట్టిన రాకేష్ పై కేసు నమోదు చేయాలంటూ గంగమ్మ బోరున విలపిస్తూ రాత్రి నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇలాంటి గొడవలు సాధారణమే అంటూ కేసులు ఎందుకు..కోడికి ఎంత రేటో చెప్పు.. రాకేష్ తో డబ్బులు ఇప్పిస్తామని పోలీసులు చెప్పారు.నా కళ్ళముందే నా కోడిని కర్రతో కొట్టి కాళ్లు విరగొట్టాడని.. నాకు డబ్బులు వద్దు ఏమి వద్దు రాకేష్ కు శిక్ష పడాల్సిందేనంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. నా కోడికి జరిగినట్లు ఊళ్లో ఏ కోడికి జరగకూడదు అని గంగమ్మ పోలీసులతో వాగ్వాదానికి దిగింది. గంగమ్మకు సర్ది చెప్పేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా వినలేదు.

# ఏపీలో నాన్ లోకల్ గా మారుతున్న రాయలసీమ విద్యార్థులు

కర్నూలు, జూలై 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగేళ్లల్లో ఏ ఒక్క ఏడాది ఇతర రాష్ట్రాల్లో చదివినా స్థానికేతరులే అంటోంది. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలోని స్థానికేతర కోటాను ఏపీ విద్యార్థులకు కేటాయించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌కు హాజరైన తెలంగాణలో చదివిన విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి స్థానికేతర కోటాలోని 15% సీట్లను కూడా ఏపీ విద్యార్థులకే కేటాయించేలా నిర్ణయం తీసుకుంది. 'ఇంజినీరింగ్‌లో చేరేముందు గత నాలుగేళ్లలో ఏ ఒక్క సంవత్సరం వేరే రాష్ట్రంలో చదివినా వారిని స్థానికేతరులుగా పరిగణిస్తారు' అని ప్రభుత్వం తెలిపిందిఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి వరకు చదివి, తెలంగాణలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులను ఇంఖఅఖ కౌన్సిలింగ్‌లో స్థానికేతరులుగా చూపడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొత్త రిజర్వేషన్ (స్థానికేతర కోటా) విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలోని సీట్లన్నీ ఏపీ వారికే దక్కేలా జీవో జారీ చేసింది.. ఈ క్రమంలో ఈ అంశంపై అవగాహన లేని కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నిబంధన పరకారం ఇంఖఅఖ కౌన్సిలింగ్ (ఇంజినీరింగ్ సీట్ల భర్తీ) జరగనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉస్మానియా, శ్రీవేంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాలయాల రీజియన్లు ఉండేవి.. అయితే విభజన తర్వాత పదేళ్లు పూర్తికాగానే ఉస్మానియా రీజియన్‌ను తొలగించారు. కొత్త రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే కొంతమంది ఏపీకి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్యోగాల కోసం వేరే రాష్ట్రాల్లో ఉంటున్నారు. గతంలో వారిలో ఎవరైనా పదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే కనుక స్థానికేతర కోటా (15% సీట్ల కోసం) కోసం పోటీలో ఉండొచ్చు. కాకపోతే కొన్ని జిల్లాలకు చెందిన చాలామంది తల్లిదండ్రులు ఏపీలో ఉంటూనే పిల్లల్ని మాత్రం తెలంగాణలోని కాలేజీల్లో ఇంటర్ చదివిస్తున్నారు. అప్పుడు వీళ్లు స్థానికేతర కోటా కింద సీటు పొందాలంటే.. వారు 10 ఏళ్లుగా ఏపీలో ఉంటున్నట్లు సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే తమ పిల్లలకు లోకల్ కోటాలో సీటు రాకపోడంపై తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన వారు వారి పిల్లల్ని పొరుగున ఉన్న రాష్ట్రాల్లో చదివిస్తున్నారు. ఉదాహరణకు కర్నూలుకు చెందిన వ్యక్తి తన కూతుర్ని తెలంగాణలో ఇంటర్ చదివించారు.. ఆమెకు మంచి మార్కులు వచ్చాయి. అయితే ఇంఖఅఖలో మంచి ర్యాంకు కూడా వచ్చింది.. ఆయన కూతురికి కర్నూలు ఇంజినీరింగ్ కాలేజీలో సీటు వస్తుంది అనుకున్నారు. కానీ నాన్-లోకల్ అని చూపించడంతో ఆందోళనలో ఉన్నారు. దీంతో తమ పిల్లలు పదో తరగతి వరకు ఏపీలోనే చదివారని గుర్తు చేస్తున్నారు.. అందుకే వారినిలోకల్ కింద పరిగణించాలని కోరుతున్నారు. చాలామందికి కొత్త రూల్స్ గురించి తెలియక ఆందోళనలో ఉన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

హైదరాబాద్

నగరవ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా కనుల పండుగ జరుగుతున్నాయి. గురు పౌర్ణమి ప్రశ్నించుకొని బాగ్ అంబర్పేట్ లోని శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా సన్నిధిలో సాయిబాబా విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజ అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగేలా నిర్వాహకులు అక్కడ అన్ని ఏర్పాట్లను చేసి ప్రత్యేక క్యూలైన్లను కూడా ఏర్పాటు చేశారు. పున్నమి నాడు శ్రీ షిరిడి దర్శించుకోవడం వల్ల అందరికీ తమ కోరికలు తీరుతాయని భక్తులు తెలిపారు.

## నరసాపురంలో గురు పూజోత్సవం

నరసాపురం

నరసాపురం పట్టణం లోని పార్క్ రోడ్లో నెలకొని శ్రీ సాయిబాబా ఆలయంలో ఈరోజు గురుపూజోత్సవం సందర్భంగా ఉదయం నుండి భక్తులతో బాబా ఆలయం కిక్కిరిసి పోయింది. ఆలయ పూజారి సాయి ఆధ్వర్యంలో బాబా వారికి భక్తులు విభూదితో పూజించారు. ఆలయ కమిటీ భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసారు.

## డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

కృష్ణా

జిల్లావ్యాప్తంగా ఏ ప్రదేశంలో అయితే నేరాలు జరిగేందుకు అవకాశం ఉంటుందో ఆ ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపడుతూ ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలతో ఆకతాయిల ఆట కట్టిస్తున్నారు కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆధ్వర్యంలో కనపడని డేగ కన్నుల డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం చేసి అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడుతున్నారు.

అందులో భాగంగా ఈరోజు గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుడ్లవల్లేరు మెయిన్ సెంటర్ నందు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నారని గుర్తించి, మద్యం సేవిస్తున్న ఇద్దరిని అదుపులోనికి తీసుకొని, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## పేదరిక నిర్మూలన కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

సి.బెళగల్

పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం సి.బెళగల్ మండలం మారం దొడ్డి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ నంబర్ 187, 188లో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మారందొడ్డి గ్రామంలో ఎస్సీ కాలనిలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కోరారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను అతి త్వరలో తీరుస్తామంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మల కోసం రాష్ట్రప్రభుత్వం పి ఫోర్ సర్వేను చేపట్టిందని, ఈ సర్వే ద్వారా దారిద్ర రేఖకు దిగ ఉన్న ప్రజలను ఉన్నత కుటుంబంలోని వ్యక్తులు తోడ్పాటు నుంచి పేదరిక నిర్మూలనకు చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని 223 మంది పిల్లలకు గాను219 మంది పిల్లలకు తల్లికి వందనం జమ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రానికి అధిక సంఖ్యలో పెట్టుబడులు చేస్తున్నారని తద్వారా నిరుద్యోగ నిర్మూలన చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయమండగిరి చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెలుగుదేశం నాయకులు పోలకల్ అమర్నాథ్, జక్రియ్య భాష, పెద్ద సోమప్ప, పాండు, పౌలయ్య, సుందరమయ్య, బాబు రాజు, చిన్న రాముడు, విక్రమార్కుడు, కురువ రంగన్న, దొమ్మల రంగన్న, పరమేష్, బోయ మున్నెప్ప, బూత్ కమిటీ మెంబర్లు కళావతి, పద్మావతి, సుంకప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి చదివిన బడికి రావడం అనందంగా వుంది

### కేంద్ర మంత్రి రామ్మోన్ నాయుడు

శ్రీకాకుళం

శ్రీకాకుళాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సమావేశంలో అన్నారు. వలసలు లేని జిల్లాగా మార్చేందుకు, పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తన తండ్రి ఎర్రన్నాయుడు చదివిన బడికి రావడం ఆనందంగా ఉందన్నారు.

రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చెందుతున్నాయి అని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. గార మండలం లోని జడ్పీ పాఠశాలలో మెగా పిటిఎం సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే గోవిందు శంకర్రావు తో కలిసి పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# టచ్ మీ నాట్ అంటున్న టాలీవుడ్

విజయవాడ, జూలై 10

ఏపీ సీఎం చంద్రబాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ ఎప్పుడు? అసలు ఆ సమావేశం ఉంటుందా? ఉండదా? స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించినా ఎందుకు సినీ ప్రముఖులు స్పందించడం లేదు? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏపీలో కూటమి అధికారంలోకి రావాలని సినీ పరిశ్రమ కోరుకుంది. అందుకు తగ్గట్టుగానే ప్రకటనలు వచ్చాయి. సినీ పరిశ్రమ పరోక్ష సహకారం అందింది. సినీ పరిశ్రమ కోరుకున్నట్టే ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. కానీ ఇంతవరకు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవలేదు. స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించినా ఇంతవరకు భేటీ కార్యరూపం దాల్చలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన జరుగుతూ వచ్చింది. హరిహర వీరమల్లుసినిమా విడుదల ఖరారు.. దానికి ముందే థియేటర్ల బంద్ అంశం తెర పైకి రావడంతో పవన్ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. సినీ పరిశ్రమ పెద్దలు సీఎం చంద్రబాబును కలవకపోవడం పై తప్పు పట్టారు. దీంతో తెలుగు సినీ పరిశ్రమలో కదలిక వచ్చింది. కలిసేందుకు ప్రయత్నాలు జరిగాయి. సినీ పరిశ్రమ వ్యక్తులు ఎవరెవరు సీఎం చంద్రబాబును కలవాలి అన్నది ఒక జాబితా తయారు అయ్యింది. అయితే ఆ జాబితాను కుదించే ప్రయత్నం జరిగిందని ఒక విమర్శ వచ్చింది. అందుకే చాలామంది సీఎం చంద్రబాబును కలిసేందుకు ముందుకు రాలేదని తెలుస్తోంది. షూటింగ్లలో బిజీ అని కొందరు.. వ్యక్తిగత పనులు ఉన్నాయని మరికొందరు సమాచారం ఇవ్వడంతో ఈ భేటీ వాయిదా పడుతూ వస్తున్నట్లు తెలుస్తోంది. సినీ పరిశ్రమకు చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ఆదేశించిన సినీ పరిశ్రమకు చెందిన పెద్దలు కలవకపోవడం ఏమిటనే ప్రశ్న వినిపిస్తోంది. నంది అవార్డులకు సంబంధించి తెలంగాణలో సక్సెస్ గా అందించి వారు చేసి చూపించారు. కానీ ఏపీ నుంచి ఆ ప్రయత్నం జరగడం లేదు. అయితే సినీ పరిశ్రమతో లడాయి వద్దని చంద్రబాబు భావిస్తున్నారు. సినీ పరిశ్రమ పెద్దలు వచ్చినా.. రాకపోయినా ఫర్వాలేదని.. ఈ అంశాన్ని పవన్ కళ్యాణ్ కు పరిమితం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. అనవసరంగా సినీ పరిశ్రమతో పెట్టుకుని లేనిపోని ఇబ్బందులు తెచ్చుకోవడం ఏమిటనేది చంద్రబాబు ఆలోచన. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం ఈ విషయంలో సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది సినీ పరిశ్రమ పెద్దలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పటికీ కొందరు వైసీపీ నేతలతో అంటగాకుతున్నారని అనుమానిస్తున్నారు. అందుకే నాడు స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. మొన్న మధ్యన సినీ పరిశ్రమపెద్దలు సీఎం చంద్రబాబును కలుస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఆ సమయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ రాష్ట్రానికి విచ్చేశారు. అందుకే సీఎం బిజీగా ఉన్నందున తరువాత భేటీ ఉంటుందని ప్రచారం నడిచింది. అయితే నెల రోజులు గడుస్తున్నా సినీ పెద్దలు ఎవరు సీఎం చంద్రబాబును కలవకపోవడం హాట్ టాపిక్ అవుతోంది. అయితే అనవసరంగా ఏపీ ప్రభుత్వంతో సినీ పరిశ్రమకు గ్యాప్ ఏర్పడింది. దీనిని పూడ్చేందుకు ప్రయత్నాలు జరగడం లేదు. అయితే ఇప్పుడు సీఎం చంద్రబాబు మాత్రం ఈ అంశాన్ని పూర్తిగా విడిచిపెట్టడం బెటర్ అన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అనవసరంగా లేనిపోని వివాదాలు కొని తెచ్చుకోవడం కంటే విడిచిపెట్టడమే మేలని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# మనిషి జీవితాన్ని మార్చే శక్తి చదువుకు వుంది...

## కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు..

**విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఉన్నత శిఖరాలకు ప్రభుత్వ విద్య..**

**అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చెస్ క్రీడా పై శిక్షణ ఏర్పాటు చేస్తాం..**

**తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోగలరని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి కొర్లగుంట లోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ గారి నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, ఉచితంగా యూనిఫామ్, షూ లు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 13000 జమ చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఈ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు లేవని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు జీవితంలో కష్టాలను ఎదుర్కొనే శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. గురువులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తెలివితేటలను పెంచేందుకు త్వరలో ప్రతి పాఠశాలలో చెస్ క్రీడ పై శిక్షణ ఏర్పాటు చేస్తామని ఈ విషయాన్ని తాను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు వివరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు తుడా తోపాటు తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని పాఠశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రవిచంద్రన్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రవికుమార్, పాఠశాల ఛైర్మన్ వాణి, ఇన్చార్జి ఛైర్మన్ రహంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెండు కల్తీ పాల తయారీ కేంద్రాలపై ఎస్వోటీ దాడులు ఇద్దరు అరెస్టు

భువనగిరిభువనగిరి జోన్ పరిధిలో కల్తీ పాల కేంద్రాలపై ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. మొన్నేవరిపంపు గ్రామంలో 80 లీటర్ల కల్తీ పాలు, 500ఎంఎల్ , హైడ్రోజన్ పెరాక్సైడ్ కెమికల్, 5 మిల్క్ పౌడర్స్ ,400 ఎంఎల్ యాసిటిక్ యాసిడ్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సామల సత్తి రెడ్డిని అరెస్ట్ చేసారు. నిందితుడు

ఎల్బీనగర్, ఉప్పల్లో స్వీట్ షాపులకు కల్తీ పాలు సప్లై చేస్తున్నాడు. సామల సత్తిరెడ్డిను భువనగిరి రూరల్ పోలీసులకు అప్పగించారు.

మరో దాడి భువనగిరి కనుముక్కల గ్రామంలో కల్తీ పాల కేంద్రంపై ఎస్ఓటి పోలీసులు దాడి చేసారు. నిందితుడు కుంభం రఘు మలక్పేట్, దిల్సుఖ్నగర్ స్వీట్ షాపులకు కల్తీ పాలు విక్రయిస్తున్నాట్లు నిర్ధారించారు. 100 లీటర్ల కల్తీ పాలు, 200 ఎంఎల్ హైడ్రోజన్ పెరాక్సైడ్, 7 ప్యాకెట్స్ మిల్క్ పౌడర్, స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కుంభం రఘును పోచంపల్లి పోలీసులకు అప్పగించారు.

## మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న మా కుమారుల్ని రక్షించండి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మహిళ వినతి**

**సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లిన పవన్ కళ్యాణ్**

విజయవాడ

ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ గండబోయిన సూర్యకుమారి అనే మహిళ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వినతిపత్రం సమర్పించారు. విజయనగరానికి చెందిన ఆమె? మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని వేడుకున్నారు. బుధవారం పవన్ కళ్యాణ్ ని కలసి.. తమ ఇద్దరు కుమారులతోపాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్టు వివరించారు. దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన హామీ ఇచ్చారు.

## మోత్కూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు

యాదాద్రి

మోత్కూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ఎడ్లబండ్లతో రైతులు ముట్టడించారు. ఇసుక రవాణాకు ఎడ్లబండ్లకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. ఎడ్లబండ్లను తీసుకువచ్చి తాసిల్దార్ కార్యాలయం ముందు పెట్టి నిరసనకు దిగారు. కోర్టు స్టే ఉన్నప్పటికీ, ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

## డా.ఎంజీఆర్ డిగ్రీ కాళాశాలకు కోటి రూపాయలు మంజూరు

ముమ్మిడివరం

ముమ్మిడివరం లో డాక్టర్ ఎంజీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కోటి రూపాయలు ముమ్మిడివరం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మంజూరు చేయించారు.

ముమ్మిడివరం ప్రధాన కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల దుస్థితిని కొద్దిరోజుల క్రితం కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ తో ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధురీలు చర్చించారు.

డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కళాశాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు,.

జూనియర్ కళాశాల ప్రాంగణంలో మూడు ఎకరాలు స్థలాన్ని డిగ్రీ కళాశాలకు భూసేకరణ చేయించడం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు జరిగిందన్నారు.

ఐదేళ్లలో నియోజవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## హయగ్రీవ స్కూలు లో ఎమ్మెల్యే రోషన్ కుమార్ సందర్శన

ఏలూరు

చింతలపూడి మండలం చింతలపూడి హయాగ్రీవ స్కూల్ లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాద్యాయులు బుక్స్ లో వునది ఉనటుగా కాకుండా.బట్టిపట్టి చదివించాడం కాకుండా లాజికల్ థింకింగ్ తో విద్యార్థులను తీర్చి దిదాలని కోరారు. రోడ్లు విషయంలో సరిగా లేవని గుంతలమయం అయ్యాయని వాటిని తొందరగా మరమతులు చేపిస్తాను అని అన్నారు.

విద్యార్థల పక్కన కూర్చున్న ఎమ్మెల్యే జీ సొంగ రోషన్ కుమార్ కాసేపు విదార్థులతో మాటలాడారు. 2024 లో పదోవ తరగతి ర్యాంకు సాధించినా విద్యార్థులకు బహుమతులు అందచేశారు

## సమాజంలో గురువు పాత్ర అత్యంత విశిష్టమైంది.మార్గమే గురువు...

### గురువే మార్గం.గురుపౌర్ణమి శుభాకాంక్షలు.

వనపర్తి. గురుపౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన పాఠశాల గురువు ×నాగులపల్లి.సీతారామారావు ని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో కలసి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి పాదనమస్కారం చేసి గురుఅశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విద్యాబుద్ధులు,సంస్కారాన్ని,ఉన్నతవిలువలతో కూడిన జీవిత పాఠాలు నేర్పించి సమాజానికి మార్గదర్శకంగా నిలిపేది గురువులు అని కొనియాడారు

# కమిషనర్ విచారణకు రాకపోతే డీజీపీని రప్పించాల్సి ఉంటుంది

హైదరాబాద్

హీరో విజయ్ దేవరకొండ కేసు విచారణకు కమిషనర్ రాకుండా ఏసీపీ రావడం పట్ల జాతీయ ఎస్టీ కమిషన్ అసహనం వ్యక్తం చేసారు. ఏప్రిల్ 26వ తేదీన రెట్రో సినిమా వేడుకలో గిరిజనుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ విజయ్ దేవరకొండపై రాయదుర్గం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. ఇదే అంశంపై జాతీయ ఎస్టీ కమిషన్ కు కూడా ఫిర్యాదు చేయడంతో, కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో విచారణకు హాజరు కావాలని కమిషనర్ కు నోటీసులు ఇస్తే మీరెందుకు వచ్చారు, ఆ మాత్రం తెలియదా అంటూ మాదాపూర్ ఏసీపీ పట్ల హుస్సేన్ నాయక్ అసహనం వ్యక్తం చేసారు. మరో 15 రోజుల్లో హైదరాబాద్ కమిషనర్ విచారణకు హాజరు అవ్వకపోతే, డీజీపీని విచారణకు రప్పించాల్సి ఉంటుందని ఏసీపీని హెచ్చరించారు.

# తల్లిని రైతు వేదికలో వదిలేసిన నలుగురు కొడుకులు

మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని భూపతి పేట గ్రామంలో కన్న తల్లిని కాదన్న కొడుకుల ఘటన గురువారం చోటుచేసుకుంది. తల్లిని సాదలేము అంటూ రైతు వేదికలో నలుగురు కొడుకులు వదిలి పెట్టారు. నలుగురు కొడుకులకు భారంగా మారిన కన్నతల్లి రైతువేదికలో తల దాచుకుంటుంది. తేలిక పాటి చద్దరితో చలికి తట్టుకోలేక వణుకుతున్న ఆమె పరిస్థితిని చూసి స్థానికులు కొడుకులు చేసిన పని పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేసు ఐదుగురు అరెస్టు

హైదరాబాద్

హెచ్సీఏ అధ్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్రావు నకిలీ పత్రాలు సమర్పించినట్లు పోలీసులు నిర్ధారించారు. జగన్మోహన్రావు శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుతో నకిలీ పత్రాలు సృష్టించారు. గౌలీపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ సి కృష్ణ యాదవ్ సంతకం ఫోర్జరీ అయింది. కృష్ణ యాదవ్ సంతకాన్ని శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసినట్లు సమాచారం. ఫోర్జరీ పత్రాలను జగన్మోహన్రావుకు కవిత అందించింది. నకిలీ పత్రాలుతోనే జగన్మోహన్రావు హెచ్సీఏ అధ్యక్షుడిగా ఎన్నికైయాడు. హెచ్సీఏ నిధులు దుర్వినియోగం చేశారని జగన్ మోహన్ రావు పై అభియోగం నమోదయింది. నిధులు దుర్వినియోగంపై టి సి ఏ అధ్యక్షుడు గురువారెడ్డి సిఐడి కి ఫిర్యాదు చేసారు. దాంతొట సిఐడి అధికారులు దర్యాప్తు చేపట్టి హెచ్ సి ఏ లో అక్రమాలు గుర్తించారు. జగన్మోహన్రావుకు కోశాధికారి శ్రీనివాసరావు సీఈవో సునీల్ సహకరించినట్లు ఆధారాలు లభించాయి. దాంతో జగన్మోహన్రావు ,శ్రీనివాసరావు, సునీత్, రాజేంద్ర యాదవ్, కవిత అరెస్ట్ అయ్యారు. .

# పరుపుల కంపేనీలో భారీ అగ్ని ప్రమాదం

ఏలూరు నగరంలో సుస్మిత ఎంటర్ప్రైజెస్ అనే పరుపులు తయారీతోపాటు పరుపులలో వినియోగించే ఫోమ్ తయారీ కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆ ప్రాంతమంతా దట్టమైనపొగతో చీకట్లు అలముకున్నాయి అటు పోలీసులు ఇటు ఫైర్ సిబ్బంది మూడు గంటల పాటు శ్రమ నోర్చి ఎట్టకేలకు మంటలను అదుపుదల చేశారు. పూర్తిగా ఆస్తి నష్టం పై ఇంకా ఫైర్ సిబ్బంది పోలీసులు ఒక అంచనాకు రాలేదు. ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఏలూరు వన్ టౌన్ సిఐ సత్యనారాయణ ఫైర్ సిబ్బంది సంయుక్తంగా ఈ మంటలను అదుపు చేసే ప్రక్రియలో పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించారు ఎట్టకేలకు మంటలను అదుపుతాలు చేశారు. ఒక్కసారిగా పొగ అలముకోవడంతో స్థానిక ప్రజలు ఊపిరాడక ఇబ్బందిపడ్డారని స్థానికులు తెలియజేశారు. ఒకసారి గా ఫైర్ యాక్సిడెంట్ కావడం మంటలు చెల్లారేగడం అలాగే పొగ అలముకోవడం భారీ శబ్దాలతో పేలుళ్లు రావడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. చివరికి మంటలను అదుపుగా చేసి పరిస్థితులు చక్కబెట్టినందుకు అటు పోలీసులకు ఇటు ఫైర్ సిబ్బందికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కెమికల్ ఎక్స్పోజర్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయ లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయ అన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతుంది. ఫైర్ యాక్సిడెంట్ జరిగిన సమయంలో పని వారు ఇంకా ఎవరు పనికి రాకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని ప్రజల భావిస్తున్నారు. ఫోమ్ తయారీ వినియోగించే కెమికల్స్ కంపెనీకి బుధవారం వచ్చే చేరుకున్నాయి అయితే వాటిని బయట ఉంచకుండా ఏసీ లోనే ఉంచాలని యజమాని ఇచ్చిన ఆదేశాలను సెక్యూరిటీ గార్డ్ పాటిస్తూ ఏసీ ఆన్ చేసి వచ్చిన కొద్ది సేపటిలోనే పెద్ద మంటలు అలముకున్నాయని ఒకసారిగా పొగ అలముకుందని సెక్యూరిటీ గార్డ్ చెప్తున్నాడు

# మెగా పీటీఎం కు హజరయిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

కొత్తచెరువుశ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిపొందిన తల్లులు, విద్యార్థులతో ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ ముఖాముఖి అయ్యారు. అ

# కూటమి ప్రభుత్వంతోనే చిత్తూరు అభివృద్ధి సాధ్యం

## చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మారుస్తాం

**అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతాం**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరును అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని ఉద్ఘాటించారు. చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్..., చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ పనులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ, భాస్కర హోటల్ సమీప రోడ్డైన చిత్తూరు రహదారి మార్గాల విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియాతో మాట్లాడారు. ఏ ప్రాంతమైన రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే అది ప్రగతి పథంలో దూసుకెళు తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన విషయాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో చిత్తూరు సర్వతో ముఖాభివృద్ధే.. తమ ప్రథమ కర్తవ్యంగా గుర్తెరిగి..,అహర్నిశలు శ్రమిస్తున్నట్టు ఎంపీ , ఎమ్మెల్యే చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ సీనియర్ నేతలు కాజూరు బాలాజీ, త్యాగరాజు, యువరాజుల నాయుడు,మాజీ కార్పొరేటర్ ఆనంద్ బాబు, కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీ

**అంతరిక్షంలో శుభాన్షు రైతు అవతారమెత్తిన శుభాన్షు శుక్లా**

**మెంతి పెసర విత్తనాలు వేసి పెంచుతున్న వైనం**

న్యూ డిల్లీ జూలై 10

ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ కు వెల్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. తాజాగా అంతరిక్షంలో శుభాన్షు రైతు అవతారమెత్తారు మెంతి పెసర విత్తనాలు వేసి పెంచుతున్నారు. చిన్నపాటి గాజు పాత్రల్లో వాటిని పెంచుతున్నారు. జీరో గ్రావిటీ వాతావరణంలో ఈ మొక్కల పెరుగుదల ఎలా ఉంటుందోనన్న దానిపై ఆయన అధ్యయనం చేస్తున్నారు. ఐఎస్ఎస్‌లోని ప్రత్యేక స్టోరేజీ ఫ్రీజర్‌లో వాటిని ఉంచి అవి మొలకెత్తే విధానాన్ని ఫొటోలు తీశారు. ఈ పరిశోధనలో ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హోసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్దపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తలు శుక్లాకు సహకరిస్తున్నారు. యాత్ర ముగించుకుని భూమికి తిరిగి వచ్చాక.. ఈ మొలకల్లోని జన్యు మార్పులు, పోషక విలువలను విశ్లేషించనున్నట్లు యాక్సియం స్పేస్ సంస్థ తెలియజేసింది. వ్యవసాయ ప్రయోగాలతో పాటు శుభాన్షు శుక్లా మరిన్ని కీలక పరిశోధనలు కూడా చేస్తున్నారు.

శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహం..!

అంతరిక్షంలో జరుగుతున్న శాస్త్రీయ ప్రయోగాలపై శుభాన్షు ఉత్సాహంతో ఉన్నారు. భారతదేశం చేపడుతున్న ప్రయోగాలపై ఆయన ప్రత్యేక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆక్సియం స్పేస్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ లూసీ లోవ్ బుధవారం ఆక్సియం-4 మిషన్‌లోని సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు. తాను చాలా బిజీగా ఉన్నానని చెప్పారు. తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నామని.. అంతరిక్ష కేంద్రంలో చాలా ప్రయోగాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థల ఇస్రో సహకారంతో పనిచేస్తోందని.. ఈ విషయంలో తాను చాలా గర్వపడుతున్నానన్నారు.

# కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి

**తల్లికి వందనం పథకం కింద నలుగురు విద్యార్థులకు అందిన సాయం**

**విద్యార్థులు, వారి తల్లితో మంత్రి లోకేష్ ముఖాముఖి**

**విద్యార్థుల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటానని హామీ**

కొత్తచెరువుః

విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి.మాధవి, ఆమె నలుగురు పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త చెరువు బీసీ కాలనీకి చెందిన పి.మాధవికి ఎనిమిదో తరగతి చదివే బాలు, ఏడో తరగతి చదివే నరసమ్మ, ఐదో తరగతి చదివే బేబీ, మూడో తరగతి చదివే సన అనే నలుగురు పిల్లలు ఉన్నారు. మాధవి నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందింది. దీంతో పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు పాఠశాలకు చేరుకున్న మంత్రి లోకేష్ ముందగా తల్లి మాధవి, నలుగురు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. యూనిఫాం, మధ్యాహ్న భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తల్లి మాధవి మాట్లాడుతూ.. తమకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందిందని, ఆ నగదును పిల్లల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పిల్లల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని చెప్పారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగుందని ఈ సందర్భంగా విద్యార్థులు చెప్పారు. మధాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నామని, పుస్తకాల బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ విధానం తీసుకువచ్చామని, వర్క్ బుక్ లు అందజేశామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని పిల్లలకు సూచించారు. తల్లికి వందనం కింద నలుగురు పిల్లలకు సాయం అందించడంతో పాటు.. మంత్రి నారా లోకేష్ తమ పట్ల చూపించిన ఆపాయ్యత పట్ల మాధవి, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# తోతాపురి రైతులవి తరగని కష్టాలు

## కనీస ధర అందించడంలో కూటమి ప్రభుత్వానిది వైఫల్యం

**మాటలు కాదు రైతులకు శాశ్వత పరిష్కారం చూపండి**

**నువ్వు కొట్టినట్లు చెయ్యి - నేను ఏడ్చినట్లు చేస్తా..**

**ఇదే కూటమి ? వైకాపా మధ్య యవ్వారం**

విజయవాడ

తోతాపురి రైతులవి తరగని కష్టాలు. ధరల పతనంతో రైతుకు తోతాపురి చేదు అయింది. - ఆరుగాలం కష్టించి పండించిన పంటకు ధర లేక రైతు విలవిలలాడుతుంటే, - కనీసం పట్టించుకునే పాపాన పోలేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందింది. 16 రూపాయలు ధర కడితే తప్పా కోలుకోలేమని రైతులు చెప్తుంటే, 4 రూపాయల కన్నా ఎక్కువ కొనడం లేదని మొత్తుకుంటుంటే, 12 రూపాయలు అందించి న్యాయం చేశామని అబద్ధాలు చెప్పడం సరికాదని అన్నారు.. కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. తక్షణం తోతాపురి రైతుల కష్టాలపై ఉన్నత స్థాయి కమిటీ వేయండి. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టండి. నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను ఏడ్చినట్లు చేస్తా.. ఇదే కూటమి ? వైకాపా మధ్య నడుస్తున్న యవ్వారం. పైకి 500 మందితో అనుమతి ఇస్తారు..10 వేల మందితో వచ్చినా సహకరిస్తారు. పరామర్శల పేరుతో దగ్గరుండి బలప్రదర్శనలు చేయిస్తారు. కళ్ల ముందే జన సమీకరణ జరుగుతున్నా ప్రేక్షక పాత్ర పోషిస్తారని అన్నారు. కూటమి వారి ప్రొడక్షన్ లో, పోలీసు శాఖ సెట్టింగ్ లో, బంగారుపాళ్యం వైకాపా మామిడికాయ సినిమాను రక్తి కట్టించారు. - కూటమి సారథ్యంలో రైతుల పేరుతో జఅఖ అధ్యక్షులు జగన్ గారు నానా యాగీ చేశారు. ఎందుకంటే జగన్ గారు మోడీ గారికి దత్తపుత్రుడు కాబట్టి. - మోడీ గారితో జగన్ గారిది అక్రమ పొత్తు కాబట్టి. మోడీ గారి మద్దతుతో జగన్ గారు ఏది చేసినా రాష్ట్రంలో చెల్లుబాటు అవుతుంది కాబట్టి. తలకాయల మీద కార్లు పోనిచ్చినా, మామిడి కాయలు తొక్కుంటూ వెళ్ళినా, రప్పా రప్పా నరుకుతామని బహిరంగంగా హెచ్చరించినా చీమంత చర్య కూడా ఉండదు. ఇది డబ్బుతో కూడిన బలప్రదర్శన తప్ప జగన్ గారిది రైతుల కోసం చేసే పోరాటం కానే కాదని అన్నారు.

# రాష్ట్రంలో మరో రికార్డు సాధనకు రంగం సిద్ధం

అమరావతి

గురువారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0.. ఒకేరోజు రెండు కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం జరిగాయి. సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి గిన్నిస్ బుక్ రికార్డు దక్కే అవకాశం.. పాఠశాలల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లు చేసారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పీటీఎం 2.0 నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లుల పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

# శ్రీసిటీ స్థాయిలో కాకినాడకు పరిశ్రమలు

కాకినాడ

కాకినాడ పరిసర ప్రాంతంలో మరెన్నో పరిశ్రమలు వస్తున్నాయని శ్రీ సిటీ తరహాలో మరింత అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఖఎౌ మాధవ్ అన్నారు.... గురుపౌర్ణమి సందర్భంగా కాకినాడ నగరంలో ఉన్న పలువురిని పెద్దలను కలిశారు. ఈసందర్భంగా బీజేపీ సీనియర్ నేత పైడా బావన ప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ.. గురు పౌర్ణమి సందర్భంగా పెద్దలను గౌరవించుకునేలా రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రం పిలుపుపై కార్యక్రమాలను చేపట్టామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో నిధులను మంజూరు చేసి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎనలేని సహాయం అందిస్తోందని తెలిపారు..రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుకు 13 వేల కోట్లు, అమరావతికి 15 వేల కోట్లు విశాఖ ఉక్కు కర్మారానికి 11440 కోట్ల ప్యాకేజీ అందించామని అలాగే విశాఖ బి కాకినాడ కారిడార్, విశాఖబి చెన్నై కారిడార్, సాగరమాల వంటి ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్లో చేపడుతున్నామని ఈసందర్భంగా తెలియజేశారు...

# దేవుడి ప్రతి రూపమే గురువునామ జపం ద్వారానే దేవుడి అనుగ్రహం

జగిత్యాల,

దేవుడి ప్రతిరూపమే గురువని,గురువుకు సేవ చేస్తే చాలని ఆయన అన్ని చూసుకుంటాడని శ్రీ శ్రీ శ్రీ సద్గురు స్వామిసమర్థ మహారాజ్ అన్నారు. గురుపౌర్ణమినీ పురస్కరించుకొని సిద్ధిపేట జిల్లాలోని సద్గురు స్వామి సమర్థ మహారాజ్ ఆశ్రమానికి జగిత్యాలకు చెందిన నీలం దశరథ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం మహిళలు, భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సద్గురు స్వామిసమర్థ మహారాజ్ భక్తులనుద్దేశించి అభిభాషణ చేస్తూ..గురువు వద్ద సద్గుణంతో ఉంటూ గురువు మాటను పాటిసస్తూ ఉంటే ఆయన జ్యానాన్ని ప్రసాదిస్తాడని,అందుకుగురువు చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. గురువు అంటే ఒక పర్వతం, ఒక గుడి లాంటివారని,గురువు దగ్గర అహం ప్రదర్శించకుండా ఉంటేశిష్యులను గురువు ఎప్పుడు పర్యవేక్షిస్తుంటాడని స్పష్టం చేశారు. గురువు,శిష్యులు బంధం జన్మ జన్మల అనుబంధమనిచెబుతూగురువుపై నమ్మకంతో ఉంటే మనకు ఏది కావాలో, సమయం వచ్చినప్పుడు గురువు అడగడకుండానే ఇస్తారని సద్గురు స్వామిసమర్థ మహారాజ్ పేర్కొన్నారు. తల్లి,తండ్రి, గురువు, ధైవాన్ని పూజించండని, నామ జపం ద్వారానే దేవుడీ అనుగ్రహం దొరుకుతుందన్నారు. గురువుకు సంబంధించిన పారాయణం చేస్తే ఆయనే మనకు అన్ని ప్రసాద్దిస్తాడని చెప్పారు. ప్రాపనీచిక స్థితి నుండి ఆధ్యాత్మిక స్థితికి మార్చడమే మనం నమ్మిన దేవుడు ఇచ్చే గొప్ప వరమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం పనిచేయాలని సూచించారు. రాష్ట్రనీ నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆశ్రమానికి మహిళలు భక్తులు తరలిరాగా క్యూ పద్ధతిలో స్వామివారిని దర్శించుకుని తమ సమస్యలు చెప్పుకుని ఉపశమనం పొందారు. స్వామిని దర్శించుకున్న వారిలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, శోభా, నాగరాజు, వంగల కిషన్, ధనుంజయ్, చక్రపాణి,బట్టు రాజు, సభిత, రాణి, వీణ, లహరీ, లావణ్య, దివ్య,తదితరులున్నారు.

# పొలం బాటలో రైతుల చెంతకు విద్యుత్ యంత్రాంగం

మెట్ పల్లి, జూలై 10రైతులు నాట్లు వేసే ప్రస్తుత ముమ్మర దశలో పొలం బాటలో విద్యుత్ అధికారులు, సిబ్బంది రైతుల పంట పొలాల్లోనే కలిసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గురువారం గుండంపల్లి గ్రామాన్ని మెట్ పల్లి ఎన్పీడీసీఎల్ డీఇ మధుసూదన్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో డీఇ మధుసూదన్ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు పోయినపుడు సంబంధిత సిబ్బందికి రైతులు సమాచారం అందిస్తే సరిచేస్తారని, కానీ తమకు తాముగా వేసుకొనే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడవద్దని హితవు పలికారు. ట్రాన్స్ఫార్మర్లు ఓవర్ లోడ్ అయితే అదనపు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తామని, వదులుగా యుండి వేలాడే తీగల మధ్య అంతర స్తంభాలు వేస్తామని, కొత్త కనెక్షన్లు సత్వరంగా జారీ చేస్తామని తెలిపారు. మోటారు కు ఐరన్ బాక్స్ స్థానంలో ఫైబర్ బాక్స్ అమర్చుకోవాలని, వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని, ఇళ్లల్లో బట్టలు ఆరవేసుకునేందుకు జీఐ వైరు ఉపయోగించరాదని సూచించారు. జగిత్యాల జిల్లాలో విద్యుత్ ప్రమాదాలను రాబోయే నెలరోజుల్లో జీరో స్థాయికి తగ్గించడానికి ప్రతీ అధికారి, సిబ్బంది నిబద్ధతతో కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఇంచార్జి ఏడీఈ మనోహర్, రాఘవపేట ఏఈ సంతోష్, రైతు నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాజేందర్ సిబ్బంది సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాశాఖలోని డిఈఈ సెట్ అడ్మిషన్స్ లలో ఈడబ్లుఎస్ కోటా వెంటనే అమలు జరపాలి

### తెలంగాణ శ్రీవైష్ణవ రాష్ట్ర సేవా సంఘం డిమాండ్

హైదరాబాద్ జూలై 10

పాఠశాల విద్యాశాఖలోని డిఈఈ సెట్ అడ్మిషన్స్ లలో ఈడబ్లుఎస్ కోటా వెంటనే అమలు జరపాలని తెలంగాణ శ్రీవైష్ణవ రాష్ట్ర సేవా సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు నేడు సేవా సంఘం అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి పీచర కృష్ణమాచార్య లు ఒక ప్రకటనను విడుదల చేసారు. తెలంగాణలోని డి. ఈడి సీట్ల భర్తీ కొరకు నిర్వహించే డిఈఈసెట్




కోర్సుల్లో ఈడబ్లుఎస్ ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేద తరగతుల విద్యార్థులకు) 10% కోటా అమలు చేయకపోవడంతో దాదాపు 375 సీట్లలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన అగ్రవర్ణ విద్యార్థులకు కు నష్టం చేకూరుతుందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి సత్వరమే చొరవగైకొని, సంబంధిత డిఈఈ సెట్ కన్వీనర్ గారికి తగు నిర్దిష్టమైన ఉత్తర్వులు వెలువరించాలని విజ్ఞప్తి చేసారు.ప్రస్తుతం డి.ఎడ్ సీట్ల భర్తీలో ఈడబ్లుఎస్ అమలు చేయడం ద్వారా 375 మంది అగ్రవర్ణ పేద విద్యార్థులకు చదువుకునే (తక్కువ ఫీజుతో) అవకాశం కలుగుతుందని, దేశవ్యాప్తంగా అన్ని 'సెట్'లలో అమలు చేస్తున్న విధంగానే, రాష్ట్రంలోని 'డిఈఈసెట్' లో కూడా ఈడబ్లుఎస్ కోటా అమలు చేసి, ఆర్థికంగా వెనకబడిన అగ్రవర్ణ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని "శ్రీ వైష్ణవ రాష్ట్ర సేవా సంఘం" పక్షాన ముఖ్యమంత్రిని డిమాండ్ చేసారు.

## సెక్రటేరియట్ లోని ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లో గురుపౌర్ణమి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్గురుపౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఆర్ అండ్ బి శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి రోజున తన శాఖ ఉద్యోగులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల మంత్రి వారిని అభినందించి,గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ప్రేమ్,ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ స్కూల్లో పేటీఎం పాల్గొన్న ఎంపి వేమిరెడ్డి

నెల్లూరునెల్లూరులోని వైవీఎం, ఆర్ఎస్ఆర్ పాఠశాలలకు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురువారం సందర్శించారు. పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో పాల్గొన్న వారు పిల్లల భవిష్యత్‌ను తల్లిదండ్రులు అంచనా వేయాలని ఎంపీ వేమిరెడ్డి తెలిపారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలలో మెగా మీటింగ్‌లు జరుగుతున్నట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## తెలంగాణ జాగృతి లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీరన్న, ఆయన అనుచరుల చేరిక

కొత్తగూడెం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతెలంగాణ జాగృతిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతపరుస్తున్నాంతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనడంలేదురాష్ట్రంలో పరిపాలన ఎట్లా ఉందో చూస్తున్నాంరాష్ట్రంలో సంపూర్ణ రైతురుణమాఫీ కాలేదురేవంత్ రెడ్డిని చర్చకు రమ్మంటే పారిపోయాడుచర్చకు వస్తానని రేవంత్ రెడ్డి పారిపోతున్నాడుఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి మాట తప్పిండుసింగరేణిని రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదుసింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు రావడం లేదుసింగరేణి బొగ్గు గనులను ప్రయివేటుపరం చేస్తామని అంటే చూస్తూ ఊరుకోమురేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి,అసమర్థ ముఖ్యమంత్రిఅనే బిరుదు ఇచ్చాముమహిళల పక్షాన జాగృతి పోరాటం చేస్తుందికొత్తగూడెం జిల్లా అంటే పరిశ్రమలు ఉండే జిల్లాఐటీసీలో కాలుష్యం లేకుండా పరిశ్రమ యాజమాన్యం దృష్టి సారించాలిస్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని పునరుద్ధరణ చేయాలిఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారుభద్రాచలం చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు ఆందోళనలో ఉన్నాయిభద్రాచలం రాముడి భూములు పురుషోత్తపట్నంలో ఉన్నాయిఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకుతుమ్మల చొరవ తీసుకోవాలిజాగృతి రౌండ్ టేబుల్ సమావేశం తర్వాత కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కు తుమ్మల ఐదు గ్రామ పంచాయతీలపై లెటర్ ఇచ్చారుపురుషోత్తపట్నంలో ఉన్న రాముడి భూములను చూడటానికి వెళ్లినరామాలయం టెంపుల్ ఈవోపైదాడి చేశారుభద్రాచల రాముడు తెలంగాణ దేవుడుసీతారామ ప్రాజెక్టు ను కేసీఆర్ గారి ప్రభుత్వంలో 70 శాతం పూర్తి చేశాం.. మిగతా పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలితెలంగాణ ఆడబిడ్డ,బీసీ బిడ్డ భద్రాచలం రామాలయం ఈవోరమాదేవిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాంఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు ఇవ్వాలని ఏపీసీఎం చంద్రబాబు నాయుడుకులేఖ రాశాముతెలంగాణలో బీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందిలోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు పెడితే చూస్తూ ఊరుకోముబీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని జూలై 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నాంరైల్ రోకోను కొత్తగూడెం జిల్లాలో ఉన్న బీసీలు జయప్రదం చేయాలి

## కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి

### తల్లికి వందనం పథకం కింద నలుగురు విద్యార్థులకు అందిన సాయం

### విద్యార్థులు, వారి తల్లితో మంత్రి లోకేష్ ముఖాముఖి

### విద్యార్థుల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటానని హామీ

కొత్తచెరువు:

విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి.మాధవి, ఆమె నలుగురు పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త చెరువు బీసీ కాలనీకి చెందిన పి.మాధవికి ఎనిమిదో తరగతి చదివే బాలు, ఏడో తరగతి చదివే నరసమ్మ, ఐదో తరగతి చదివే బేబీ, మూడో తరగతి చదివే సన అనే నలుగురు పిల్లలు ఉన్నారు. మాధవి నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందింది. దీంతో పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు పాఠశాలకు చేరుకున్న మంత్రి లోకేష్ ముందగా తల్లి మాధవి, నలుగురు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. యూనిఫాం, మధ్యాహ్న భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తల్లి మాధవి మాట్లాడుతూ.. తమకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందిందని, ఆ నగదును పిల్లల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పిల్లల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని చెప్పారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగుందని ఈ సందర్భంగా విద్యార్థులు చెప్పారు. మధాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నామని, పుస్తకాల బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ విధానం తీసుకువచ్చామని, వర్క్ బుక్ లు అందజేశామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని పిల్లలకు సూచించారు. తల్లికి వందనం కింద నలుగురు పిల్లలకు సాయం అందించడంతో పాటు.. మంత్రి నారా లోకేష్ తమ పట్ల చూపించిన ఆపాయ్యత పట్ల మాధవి, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

### పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ మీటింగ్

భవిషత్ లో అనారోగ్యంతో పిల్లలు మృత్యువాత పడకూడదు

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

అల్లూరి జిల్లా పాడేరు, జూలై 10:

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. పాడేరు మండలం గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సర్వశిక్షాభియాన్ ఏర్పాటు చేసిన మెగా పి టి ఎమ్ 2.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మీయ కలయిక సమావేశం జిల్లాలో 2900 పాఠశాలలో కార్యక్రమం జరిగిందన్నారు. పాఠశాలలో వసతులు సమాకూర్చడంతో పాటు విద్యాప్రమాణాల స్థాయి ఎలా ఉందొ ప్రతీ విద్యార్ది తల్లిదండ్రులు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసిందని, జిల్లాలో తల్లికి వందనం సంబంధించి ఎంత మంది పిల్లలు ఉన్న తల్లులకు తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలో 1,52,013 మంది తల్లులు ఉండగా 1,56,182 మంది పిల్లలకి గాను తల్లుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో రూ.20కోట్ల, 30లక్షల, 6,600 జామచేయడం జరిగిందన్నారు. ఈరోజు కార్యక్రమానికి సుమారు 95 శాతం తల్లిదండ్రులు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందన్నారు.జిల్లాలో 80% మంది పిల్లలు రెసిడెన్సియల్ లో ఉంటున్నారని, జిల్లా పిల్లలు క్రమశిక్షణతో ఉంటారన్నారు. యోగాంధ్రాకి హాజరై క్రమశిక్షణ తో పాల్గొని జిల్లాకి మంచి పేరు తెచ్చారని అభినందనలు తెలిపారు. పిల్లల భవిషత్ తీర్చిదిదేది ఉపాధ్యాయలదే అన్నారు. విద్యా శాఖ మంత్రివర్యులు విద్యాభివృద్ధికి ఎన్ని పథకాలు అందజేసినా చాలదని గుర్తించి, మెగా పేరెంట్స్ మీటింగ్ మంచి ఫలితాలు ఇస్తుందని గుర్తించి గౌరవ విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్ గారు ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. పిల్లలో ఉన్న సృజనత్మకత గుర్తించాలాన్నారు. ఉపాధ్యాయులు ఏజన్స్ ప్రాంతంలో కష్టపడి విద్యను అందజేస్తున్నారన్నారు. మన ప్రాంత అభివృద్ధికి చదువే కీలకమన్నారు. ఈ సంవత్సరం 30వేల ఎకరాలు కాఫి మొక్కలు పెంపకానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిషత్ లో అనారోగ్యంతో పిల్లలు మృత్యువాత పడకూడదని సకాలంలో వైద్యం అందించేలా ముందస్తు చేర్యలు చేపట్టాలన్నారు. నాటు వైద్యనికి, పసర మందులు వాడకూడదన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.కార్యక్రమంలో ముందుగా పిల్లలతల్లి తండ్రులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు అందిస్తున్న ప్రోగ్రస్ రిపోర్ట్ చూస్తున్నారా, పిల్లలకు ఎ సబ్జక్ట్ ఎలా చేదువుతున్నారు అన్న అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం సొమ్ము పడిందా అని తల్లులతో ఆరాతీశారు. ప్రభుత్వ అందిస్తున్న సొమ్మును సుకన్య సమృద్ధి యోజనలో పొదుపు చేసుకోవాలన్నారు. అలాగే స్కూల్ యూనిఫామ్ లో లేని పిల్లలను గుర్తించి ఎందుకు యూనిఫామ్ ఇవ్వలేదు అని ట్రైబుల్ వెల్ఫర్ ఉపసంచాలకులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడి ఆరాతీసి వెంటనే యూనిఫామ్ అందించేలా చేర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లులకు పాద పూజ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పిల్లలు తయారు చేసిన క్రాఫ్ట్ ఐటమ్స్ తిలకించారు. 70వేలు గ్రీన్ పాస్ పోర్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మొక్కలు అందజేసిన పాస్ పోర్ట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ బాలికలే ఎక్కువ శాతం ఎన్రోల్ అవుతున్నారన్నారు. పిల్లలు మీ అభివృద్ధికి అవసరం అందుకు పిల్లలని స్కూల్ పంపాల్సిన భాద్యత తల్లిదండ్రులదె, నెలకి ఒక సారి పాఠశాలలకి తల్లిదండ్రులు వచ్చి పిల్లల చదువు తదితర అంశాలపై ఆరా తీయడమే కాకుండా మీ పిల్లకి అభిరుచిని గుర్తించి వారి అభ్యున్నతికి మార్గదర్శులు కావాలన్నారు.మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజున ఇటువంటి మహోత్తర కార్యక్రమం ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై దృష్టి సారించింది. పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు. శారీరక మానసిక అభివృద్ధికి కావలసిన ఆహారాన్ని అందజేస్తున్నారు.

## అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

ఉప్పల్

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఐపీఎస్ సీజన్ లో ఎస్ఆర్ హెచ్, హెచ్ సిఏ మధ్య టికెట్స్ విషయంలో అవినీతి ఆరోపణలు వివాదం చెలరేగింది. ఐపీఎల్ టిక్కెట్ విషయంలో అక్రమాలకు పాల్పడ హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ని, హెచ్ సి ఏ కార్యవర్గాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. వ్యాపార వేత్తలకు హెచ్ సి ఏ అధ్యక్ష పదవి ఇవ్వడానికి డీవైఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. సిఐడి విచారణలో హెచ్ సి ఏ అధ్యక్షుడు అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ను, సిఈఓ ని, హెచ్ సి ఏ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి అనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్, రాష్ట్ర నాయకులు ఆర్ఓల్ మూర్తి,విజయ్, నాగరాజు,రవి, కుమార్ రాజయ్య,ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు.

సిఐడి విచారణలో హెచ్ సి ఏ అధ్యక్షుడు అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ను, సిఈఓ ని, హెచ్ సి ఏ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యదర్శి డివైఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్, రాష్ట్ర నాయకులు ఖీఓ మూర్తి,విజయ్, నాగరాజు,రవి, కుమార్ రాజయ్య,ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు

## కల్తీ కల్లు భాదితులను పరామర్శించిన మంత్రి దామోదర రాజ నర్సింహా

కూకట్పల్లి

కల్తీ కల్లు బాధితులను నిమ్స్లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. డాక్టర్లను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని నిమ్స్ డైరెక్టర్ బీరప్పను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. 31 మంది నిమ్స్లో చికిత్స పొందుతున్నారు. అందరూ స్టేబుల్గా ఉన్నారు. ఒక నలుగురికి డయాలసిస్ చేస్తున్నారు. ఒక నాలుగైదు రోజుల్లో అందరూ డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. ఘటనపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం విచారణ చేయిస్తుంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి ఘటనలు పునరావృతం అవకుండా చర్యలుంటాయని అన్నారు,.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులోకి ఈడీ ఎంట్రీ..

### విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్ తో సహా 29 మంది సినీ ప్రముఖులపై కేసు నమోదు

హైదరాబాద్ జూలై 10

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులోకి ఈడీ ఎంటరైంది. విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్ సహా 29 మంది సినీ ప్రముఖులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదుచేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు. ఇక సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లలలో నీతూ అగర్వాల్, విష్ణు ప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత వంటి పేర్లు ఉన్నాయి. వీరితోపాటు మరికొందరు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్లపై ఈడీ కేసు నమోదుచేసింది.

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే యాంకర్లు విష్ణుప్రియ, రీతు చౌదరి, శ్రీముఖి, శ్యామలను విచారించిన విషయం తెలిసిందే. అదేవిధంగా 19మంది యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి.

ఈడీ కేసు నమోదుచేసింది వీరిపైనే..

1. రానా దగ్గుబాటి,2. ప్రకాష్ రాజ్,3. విజయ్ దేవరకొండ,4. మంచు లక్ష్మి,5. ప్రణీత,6. నిధి అగర్వాల్,7. అనన్య నాగెళ్ల,8. సిరి హనుమంతు,9. శ్రీముఖి,10. వర్షిణి సౌందరరాజన్,11. వాసంతి కృష్ణన్,12. శోభా శెట్టి,13. అమృత చౌదరి,14. నయని పావని,15. నేహా పఠాన్,16. పాండు,17. పద్మావతి,18. ఇమ్రాన్ ఖాన్,19. విష్ణు ప్రియ,20. హర్ష సాయి,21. బయ్యా సన్నీ యాదవ్,22. శ్యామల,23. టేస్టీ తేజ,24. రీతు చౌదరి,25. బండారు శేషాయని సుప్రీత,26. బెట్టింగ్ యాప్‌ల నిర్వహణ,27. కిరణ్ గౌడ్,28. అజయ్, సన్నీ, సుధీర్ (సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్లు),29. యూట్యూబ్ చానెల్ 'లోకల్ బాయ్ నాని' మొదలగు వారు ఉన్నారు.

# వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 10:వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివేక ఫౌండేషన్ చైర్మన్ తికుళ్ల సాయిరెడ్డి తెలిపారు.గురువారం వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చివ్వేంల నందు వేదవ్యాసమహర్షి జన్మదినమును పురస్కరించుకొని ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాసమహర్షి ప్రపంచానికి భగవద్గీత భారతం భాగవతం ఇతిహాసాలుపురాణాల ద్వారా గొప్ప జ్ఞానాన్ని అందించారని, అందుకే వారి పుట్టినరోజున దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి జరుపుకుంటామని అందులో భాగంగానే ఈ కార్యక్రమం జరుపుకుంటున్నామని తెలిపారు.జాతి నిర్మాతలు అయిన ఉపాధ్యాయులే దేశాన్ని, ధర్మాన్ని, సంస్కృతి- సాంప్రదాయలను రక్షింనస్తా, మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న యం.ఇ.ఓ.కళారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల అభివృద్ధికిఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ గురుపూర్ణిమ రోజున గురువులకు సన్మానం చేయడం హర్షదాయకం అంటూ వివేక ఫౌండేషన్ వ్యవస్థాపకులు తికుళ్ళ సాయి రెడ్డిని అభినందించారు. ఉ



పాధ్యాయులు అంకితభావం తో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంచేయాలన్నారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి జి. కళారాణి,జి.హెచ్.యం. శైలజ,చివ్వేంల గ్రామంలో గల జి.ప.ఉ.పా, మం.ప.ప్రా.పా,కె.జి.బి.వి, మినీ గురుకులం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యామ రమేష్ నిమ్మల నిర్మల,నాగలక్ష్మి,రజితారెడ్డి లను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి, పుస్తకాలను జ్ఞాపికగా అందజేయడం జరిగింది.ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు పది కుర్చీలను, విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శేరి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల బాల సదన్ ని సందర్శించిన, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 10: పుట్టినరోజు, పండగలు లేదా ఏదైనా ఇతర అకేషన్లలో బాలసదనం బాలలతో గడపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజలకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల బాల సదన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా బాల సదనంలో ఉన్న వసతులు, సౌకర్యాల గురించి ఆరా తీశారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాలు కనుక్కున్నారు. వారికి దుప్పట్లను అందించారు. అందరూ మంచిగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి వర్షాకాలం దృష్ట్యా దుప్పట్లు వంపిణీ చేయడం జరిగిందని, దాతలు ఎవరైనా వారి పుట్టినరోజులకు, పండగలకు లేదా ముఖ్యమైన రోజులలో బాలసదనంకు వచ్చి పిల్లలతో సమయం గడపి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. కొత్త భవనం యొక్క కన్స్ట్రక్షన్ గురించి కాంట్రాక్టర్ తో, పిఆర్ డిపార్ట్మెంట్ వారితో ఆరా తీశారు. త్వరగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సూపరిండెంట్ సంగమేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మడిదల రైతులకు మెరుగైన నష్టపరిహారం అందిస్తాం.:పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



గుమ్మడిదల, జూలై 10 (భారత శక్తి): గుమ్మడిదల పరిధిలోని సర్వే నంబర్ 109లో పరిశ్రమల ఏర్పాటు కోసం చేపడుతున్న ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ అంశంలో నష్టపోతున్న ప్రతి రైతుకి మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.బుధవారం సాయంత్రం భూములు కోల్పోతున్న గుమ్మడిదల రైతులు పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. టీజీఐఐసి ఆధ్వర్యంలో చేపట్టబోయే పరిశ్రమల పార్కు కోసం చేపడుతున్న భూ సేకరణ అంశంలో న్యాయమైన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. భూసేకరణ అంశంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలపై.. జిల్లా అదనపు కలెక్టర్ మాధురితో ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్ లో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందించకుండా నష్టపరిహారం అంశంలో తుది నిర్ణయం తీసుకోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్లి.. రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయనున్నట్లు ఆమెకు తెలిపారు. అప్పటివరకు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, బలవంతంగా సంతకాలు తీసుకోవద్దని సూచించారు. రైతులు సైతం భయాందోళనలకు.. అపోహలకు గురికావద్దని కోరారు. రైతులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, అంజి యాదవ్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో ఆక్రమణలు తొలగించ కుంటే నిరాహారదీక్ష

## -రంగసముద్రం చెరువు నీటిసంఘం అధ్యక్షుడు చెరుకూరి వీరచెంద్రాయుడు

పోరుమామిళ్ల, భారత శక్తి ప్రతినిధి, జూలై 10: పోరుమామిళ్ళమండలంరంగసముద్రం చెరువులో ఆక్రమణలు తొలగిం చక పోతే తన కమిటీ సభ్యులతో కలిసి నిరాహార దీక్షలకు పునుకుంటా మని రంగసముద్రం చెరువు నీటి సంఘంచైర్మన్ చెరుకూరి చెంద్రాయుడు పేర్కొన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రంగస ముద్రం చెరువులో ఎటుచూసినా ఆక్రమణలు పెరిగిపోయి పంటలు, స్విమ్మింగ్ పూల్,విద్యుత్ లైన్ లు, తారు రోడ్లు,రెకుల షెడ్లు వేసుకున్నారన్నారు. వీటిపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టికి అర్జీల రూపంలో పిర్యాదు చేశామని,బద్వేలు తెలుగు దేశం పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి అధికా రులను ఆదేశించారు. కానీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సర్వే నెంబర్ 226.227.228,916,1194 లో కొందరు అక్రమంగా డికేటి పట్టాలు సృష్టించి,ఆన్లైన్ చేయించుకున్నారన్నారు.

చెరువు మధ్యలో తారురోడ్డు వేశారు.దానిని తొలగించి చెరువుచుట్టూ సర్వేచేయించి హద్దులకు రాళ్లు వేసి ఆక్రమణలు తొలగించి చెరువును కాపాడి రైతులకు నీటిని అందుబాటులో ఉంచేందుకు తాము పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. కడప జిల్లా కలెక్టర్, బద్వేలు ఆర్డిఒ గారు వాటిని రద్దు చేసి, చెరువు చుట్టూ సర్వే చేసిహద్దులు కూడా వేశారన్నారు. కాని నీటి పారుదలశాఖ అధికారులు మాత్రం చెరువులో ఆక్రమణలు, స్విమ్మింగ్ పూల్, విద్యుత్ లైన్,తొలగిం చడంలో పూర్తీ నిర్లక్ష్యంచేస్తున్నారు. వారు ఎలాంటి చర్యలు లేనందున వారి ఆక్రమణదారులు మితిమీరిపోతున్నారు. రంగసముద్రం చేరువులో సర్వే నెంబర్ 226 లో 135.5 ఎకర ములు, సర్వే నెంబర్ 227లో 41.1 ఎకరములు, సర్వే నెంబర్ 228 లో 8.56 ఎకరములు. సర్వేనెంబర్916 లో 21.48ఎకరములు,సర్వేనెంబర్ 1194 లో 5.88ఎకరాలు మొత్తం



211.40 ఎకరములతో చెరువునిర్మాణం జరిగిందన్నారు. అయితే కొందరు వైస్సార్సీపి నాయకులు చెరువులో అడ్డంగా తారురోడ్డు వేయడంతో బయటి వ్యక్తులు సర్వేనెంబర్227/1, ఖాతానెంబర్1313 లో పురుషోత్తం శ్రీరాములు 5-00 ఎకరములు, 227/1లో ఖాతా నెంబర్ 1316 లో సింహమన్మదరావు సర్వేనెంబర్ 227/2.లో ఖాతానెంబర్1808లో కె.సరస్వతి2.09ఎకరములు డికేటి సర్వే నెంబర్ 227/2 షేక్ సయ్యద్ హు స్సేన్ ఖాతా నెంబర్1809 లో4.04 ఎకరములు డికేటి సర్వేనెంబర్ 227/3 బంకు పిచ్చయ్య ఖాతా నెంబర్ 39లో 2.09 ఎకరములలో మొత్తం 23.70 ఎకరములు అక్రమ పట్టాలు ఇచ్చినట్లు నకిలీ పట్టాలు చూపుతున్నారు.అంతే కాకుండా సర్వేనెంబర్ 1194లో 5.88 ఎకరములు వైస్సా ర్సీపి కడప జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి అను వ్యక్తి ఆక్రమించి ఏకంగా స్విమ్మింగ్ పూల్ నిర్మించి,అక్కడ రేకులషెడ్లు వేసి అక్రమంగా డబ్బులు సంపాదించుకుంటున్నారన్నారు.అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగిస్తారా లేక నిరాహారదీక్ష కు కూర్చోవాలో తేల్చాల్సి ఉందన్నారు.

# పోరుమామిళ్ల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 23 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, పలకల పంపిణి

భారత శక్తి ప్రతినిధి, కడప,జూలై 10: కాశినాయన మండలం చెన్నవరం గ్రామంలోని ఎం. పి. పి. ఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోరుమామిళ్ల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 23 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, పలకలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మోటపోతుల శివకుమార్ , సెక్రటరీ గంగిశెట్టి పవన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు గంగిశెట్టి సత్యనారాయణ, వోటపోతుల సుబ్రమణ్యం ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.అలాగే ఆ పాఠశాల ఉపాధ్యాయులు



ఎం.వెంకట్రామిరెడ్డి మరియు బి.వి. నారాయణరెడ్డి ఈ కార్యక్రమం ను విజయవంతం చేయడం జరిగినది.

# గవర్నర్ చేతులు మీదుగా పి హెచ్ డి పట్టా పొందిన కంది బండ గ్రామ వాసి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 10:సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం కందిబండ గ్రామానికి చెందిన పత్తిపాటి చిన రామయ్య, ధనమ్మల కుమారుడు పత్తిపాటి వెంకటేశ్వర్లుకు కాకతీయ యూనివర్సిటీ ఏడ్యుకేషన్ విభాగ పరిశోధకుడిగా డాక్టరేట్ ప్రకటించినది"ఏ స్టడీ ఆన్ ది అవేర్నెస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఆర్.టీ ఈ -2009 యాక్ట్ ఎమాంగ్ ద టీచర్స్ - అనే అంశం పై పరిశోదాత్మక సిద్ధాంత గ్రంధానికి వెంకటేశ్వర్లు కి డాక్టరేట్ ప్రదానం చేశారు. చిన్ననాటి నుండి తన విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ విద్యాసంస్థలలోనే అభ్యసించి ఎన్నో కష్టాలను అనుభవించి డాక్టరేట్ పొందడం చాలా అందంగా ఉంది.డాక్టరేట్ రావడం పట్ల అతని తల్లి దండ్రులు,స్నేహితులు, గ్రామస్తులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.

# పోరుమామిళ్ల వెంగమాంబ ఉన్నత పాఠశాల నందు ఘనంగా తల్లితండ్రులు,ఉపాద్యాయుల ఆత్మీయ సమావేశము



పోరుమామిళ్ల, భారత శక్తి ప్రతినిది, జూలై 10: పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామం మంచి విద్యాబుద్దులను అందిస్తున్న శ్రీ వెంగమాంబ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయుల సమావేశము అట్టహాసంగా నిర్వహించారు. వెంగమాంబ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ పుల్లపు నాయుడు మాటలాడుతూ ఇ సమావేశము నిర్వహించడము చాలా సంతోషంగా వుంది అన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులకు ఆట విడుపుగా మగ వారికి తాడు లాగడం అలాగే స్త్రీలకు కుర్చీలాట,ఆశక్తికర పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఆటల పోటీలలో గెలిచిన వారికి ఆశక్తికర బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థినులకు ప్రత్యేకముగా గుడ్ టచ్ బాడ్ టచ్ లాపై అవగాహన సదస్సులు స్కిట్ ల రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఇందులో పాల్గొనడం వల్ల ఉపాధ్యాయులకు తల్లి తండ్రులకు మధ్య మంచి ఆత్మీయ సంబంధం ఏర్పడిందని విద్యార్థుల తల్లి తండ్రులు అభి ప్రాయ పడ్డారు. ఈ సమవేశములో విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు,రమణ లు పాల్గొన్నారు.

# కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని విధుల నుండి శాశ్వతంగా తొలగించాలి.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జులై 10, (భారత శక్తి):మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కోటపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడి పై ఫోక్సొ చట్టం కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేసి విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని అన్నారు...జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఘటనలు జరగడం బాధాకరమని సదరు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యకరంగా మాట్లాడడం వారిని తాకరాని చోట తాకడం లాంటి పనులు చేనస్తా విద్యార్థినిలను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం పట్ల తక్షణమే సదరు ఉపాధ్యాయుడు పై పోక్సో చట్టం కింద



కేసు నమోదు చేసి సస్పెండ్ చేసి విధుల నుండి శాశ్వతంగా తొలగించి ఇలాంటివి పునరావృతం కాకుండా ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మరియు పాలనాధికారి, ఐటీడీఏ పీవో గారు స్పందించి బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా ప్రధానోపాధ్యాయురాలను నియమించాలని అన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

## యోగా గురువు ముల్కల్ల శంకర్, నృత్య గురువు ఉప్పులేటి నరేష్ లకు సత్కారం

మందమర్రి టౌన్, జులై 10, (భారత శక్తి):గురు పౌర్ణమి సందర్భంగా మందమర్రి పట్టణంలోనీ బిజెపి కార్యాలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న యోగా గురువు ముల్కల్ల శంకర్, కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జానపద నృత్య కళాకారుడు ఉప్పులేటి నరేష్ లను అతిథుల చేత శాలువాతో సత్కరించి, పూల మాల వేసి ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా యోగా సాంస్కృతిక రంగాల్లో తమ సేవలందిస్తున్న



గురువులను సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పానుగంటి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి కృష్ణ, సీనియర్ నాయకులు దీవి దీక్షితులు, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పోతునూరి రాజేందర్, ఉపాధ్యక్షుడు శనివారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, సీనియర్ నాయకులు కొంతం రాజు, గాదె రాములు, మారం రంజిత్, ఓం ప్రకాష్, వెంకటరమణ చారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారవంతులైన విద్యార్థులే భారతావని ఆశాజ్యోతులు: జి. వి. సి.ఏ. తెలంగాణ ప్రాంత కన్వీనర్ శ్రీ చౌదూరి నరసింహారావు





హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, జూలై 10:విద్యతో పాటు సంస్కారాన్ని అలవర్చుకున్న విద్యార్థులే భవిష్యత్తులో భారతావని ఆశాజ్యోతులు గా వెలుగొందగలరని, దేశ రథాన్ని ముందుకు నడిపే సారథులు అవుతారని భారత్ వికాస్ పరిషత్ గురువందన్ చాత్రాభినందన్(జి.వి.సి.ఏ.) తెలంగాణ ప్రాంత కన్వీనర్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ చౌడూరి నరసింహారావు అభిప్రాయపడ్డారు.గురు పౌర్ణమి మరియు భారత్ వికాస్ పరిషత్ 63 వ స్థాపన దినోత్సవ వేడుకలు గురువారం నాడు అలకాపురి లోని వి. డి. ప్రసాద రావు మెమోరియల్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగిన “గురు వందన్ చాత్రాభినందన్” కార్యక్రమానికి అధ్యక్షత వహించి శ్రీ చౌడూరి నరసింహారావు పై విధంగా అభిప్రాయపడ్డారు.గురువు గురించి, శిష్యులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దడంలో గురువు యొక్క పాత్ర గురించి, సంస్కార నిర్మాణానికై గురువులు వహించాల్సిన బాధ్యత గురించి, సోదాహరణ పూర్వకంగా వివరించారు గురువంటే వేదవ్యాస మహర్షి అని, వేదాలను క్రమబద్ధీకరించిన మహర్షి వేదవ్యాస మహర్షి అని, ఈరోజు వేదవ్యాస భగవానుని పూజించడం హిందువుగా మనందరి ముఖ్య కర్తవ్యమని గుర్తుచేశారు. నేటి విద్యార్థులు వివేకానంద స్వామిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెబుతూ... వివేకానందుని బాల్యంలో జరిగిన సంఘటనను వివరించారు. తల్లి, తండ్రి తొలి గురువులని, చదువు చెప్పే టీచర్ను గౌరవించాలని హితవు చెబుతూ.. నేటి విద్యార్థులే రేపటి ఆశాజ్యోతులని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అడుగడుగునా విద్యార్థుల కరతాళ ధ్వనులతో ప్రాంగణమంతా మారు మ్రోగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. శివరామకృష్ణ సంపర్కము, సహయోగము, సంస్కారము, సేవ, సమర్పణ అనే పంచ ‘స’ కారాత్మక కార్యాచరణతో భారత్ వికాస్ పరిషత్ 63 ఏళ్లుగా తన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా కొనసాగిస్తూ ముందుకెళుతుందని, దేశ సేవలో ముందుందని పంచ ‘స’ కారాలను ఎంతో చక్కగా వివరించారు.ఈ సందర్భంగా వి. డి. ప్రసాద రావు మెమోరియల్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ సి. నారాయణ మూర్తిని అతిథులు వివేకానందుని జ్ఞాపిక , చౌడూరి నరసింహారావు రచించిన ఆణిముత్యాలు నవ కవి రత్నాలు పుస్తకాలతో, శాలువతో ఘనంగా గురు వందన్ సత్కారం చేశారు. హైస్కూల్లో మంచి ర్యాంకు సాధించిన ఒక విద్యార్థినిని, ఒక విద్యార్థిని ఎంపిక చేసి వారికి వివేకానందుని పుస్తకాలు, చౌడూరి నరసింహారావు పుస్తకాలతో అభినందించారు. భారత్ వికాస్ పరిషత్ లాల్ బహదూర్ శాస్త్రి నగర శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి వై. శివకుమార్ ఎంతో గట్టి పట్టుదలతో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి. డి ప్రసాద రావు మెమోరియల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి జయశ్రీ , స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఎంతో చక్కగా సహకరించారు. తొలుత స్వాగత పలుకులు పలికిన వై. శివకుమార్ వందన సమర్పణతో కార్యక్రమం సంపన్నమైంది.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది: ప్రావీణ్య, జిల్లా కలెక్టర్



పటాన్‌చెరు, జూలై 10 (భారత శక్తి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్ రూమ్ పథకాలలో పక్క ఇల్లు నిర్మించి ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ లతో కలిసి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన రెండు పడక గదుల ఇండ్లను ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్ కలెక్టర్ ప్రావిణ్య, జిహెచ్ఎంసి కమిషనర్లు పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గల వసతులను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు మెరుగైన వసతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు, బ్యాంక్ సౌకర్యాలు, పోస్ట్ ఆఫీస్ ప్రైమరీ ఇంటర్ సెంటర్ అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వ పాఠశాలు , ఇతర సౌకర్యాలు , వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు మెరుగైన రవాణా వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2 బీహెచ్ కె కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు బస్సు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.లబ్ధిదారులు తమ వాటాగా పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయాలని సూచించారు.

తమ ఇండ్ల ఆవరణలో పచ్చని చెట్లు మొక్కలు నాటడం వల్ల ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని ఆ దిశగా లబ్ధిదారులకు కృషి చేయాలని అన్నారు.అనంతరం అల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో మహిళా సాధికారతలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను అధికారులు పరిశీలించారు స్వశక్తితో క్యాంటీన్ నడిపిస్తున్న మహిళలను అభినందించారు. మహిళాసాధికారత ,మహిళలఆర్థిక స్వాలంబనకోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా వివిధ వ్యాపారాలలో రాణించడానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ ఏం .చైతన్య కుమార్ , జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీదేవి , సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి , తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్, గృహనిర్మాణ శాఖ అధికారులు మున్సిప ల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు



మందమర్రి టౌన్, జులై 10, భారత శక్తి:యోగా గురువు ముల్కల్ల శంకర్, నృత్య గురువు ఉప్పులేటి నరేష్ లకు సత్కారం గురు పౌర్ణమి సందర్భంగా మందమర్రి పట్టణంలోనీ బిజెపి కార్యాలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న యోగా గురువు ముల్కల్ల శంకర్, కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జానపద నృత్య కళాకారుడు ఉప్పులేటి నరేష్ లను అతిథుల చేత శాలువాతో సత్కరించి, పూల మాల వేసి ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా యోగా సాంస్కృతిక రంగాల్లో తమ సేవలందిస్తున్న గురువులను సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పానుగంటి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి కృష్ణ, సీనియర్ నాయకులు దీవి దీక్షితులు, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పోతునూరి రాజేందర్, ఉపాధ్యక్షుడు శనివారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, సీనియర్ నాయకులు కొంతం రాజు, గాదె రాములు, మారం రంజిత్, ఓం ప్రకాష్, వెంకటరమణ చారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ కోఆర్డినేటర్ అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి: బీసీ విద్యార్థి సంఘం నేత లింగయ్య యాదవ్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 10:ఉమ్మడి నల్గొండ జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. రీజనల్ కోఆర్డినేటర్ గెస్ట్ లెక్చరర్స్ ని ఆమెకు ఇష్టం వచ్చినట్లు తీసేయడం, వాళ్ల కు సంబంధించిన వాళ్లను రిక్రూమెంట్ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. దేవరకొండ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నటువంటి గేస్ట్ కోచ్, ఇంగ్లీష్, మ్యాథ్స్ లెక్చరర్ ప్రిన్సిపాల్ లపై విచారణ జరపాలని తెలిపారు. సూర్యపేట లో ఉన్నటువంటి మద్దిరాల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ఇంటి వద్ద స్కూల్ సానిటరీ సిబ్బందితో పని చేయించు కోవడం, డిగ్రీ కాలేజీలో లేని ఎకనామిక్స్ సబ్జెక్ట్ ని ప్రవేశపెట్టి తనకు కావలసిన గెస్ట్ లెక్చరర్ నియమించుకొని అతనితో తనకు కావలసిన పనులన్నీ చేయించుకోవడం జరుగుతుందని అన్నారు. స్కూలు చెక్కులు రాయించడం ఆ డబ్బులు డ్రా చేసుకొని రావడం వంటి చర్యలు చేపడుతున్న ప్రిన్సిపల్, రెగ్యులర్ లెక్చరర్ ఉన్న సోషలజి సబ్జెక్ట్ ని తీసేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇలాంటి పనులన్నీ చేసిన ప్రిన్సిపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.వీటన్నిటికీ సహకరిస్తున్న రీజినల్ కోఆర్డినేటర్ పై విచారణ జరిపి చట్టపరమైన చర్య తీసుకుని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారు

## -యోగ గురువులకు ఘనంగా సన్మానం



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై10:ప్రతి ఒక్కరు తమ జీవితంలో యోగా నేర్చుకుని ఆరోగ్యవంతులు కావాలని యోగ ప్రచార సమితి తెలంగాణ అధ్యక్షులు ప్రసాద్, బ్రాహ్మణ కళ్యాణ మండపం అధ్యక్షులు చకిలం రాజేశ్వరరావు, సంత్ నిరంకార్ సంస్థ అధ్యక్షులు కదారి సరళ, ప్రముఖ వైద్యుడు డాక్టర్ పి .వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో గురుపౌర్ణిమ (వ్యాస పూర్ణిమ) సందర్భంగా యోగా గురువులు చాడపాపిరెడ్డి పాటు సుధాకర్ ,సుదర్శన్ రెడ్డి, మమతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు పూర్ణిమ అనేది ఆధ్యాత్మిక గురువులకు, వారి మార్గ దర్శకత్వం లో నేర్చుకున్నజ్ఞానానికి కృతజ్ఞతను చూపించడానికి జరుపుకునే ముఖ్యమైన పండుగ ఈ పండుగ అని అన్నారు.గురువులు, ఆధ్యాత్మిక మార్గదర్శకులు మన జీవితాల్లో పోషించే ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తుందనీ,జ్ఞానం ,ఆధ్యాత్మికత మార్గంలో మనకు సహాయపడుతుందని తెలిపారు.యోగా గురువు చాడ.పాపిరెడ్డి మాట్లాడుతూ గురువులు కీర్తిశేషులు సిద్ధరాజ్ తపోదన గిరి స్వామీజీ శ్రీమతి తిరుమల దేవి గార్ల వలన నేను జీవితంలో యోగా నేర్చుకుని ఇక్కడ దాకా చేరుకోవడం సాధ్యమైందనీ తెలిపారు.యోగ మనకు ఆరోగ్యంతో పాటు జ్ఞానాన్ని సంపాదించడంలో ఎంతో ఉపయోగపడుతుందనీ ,ప్రస్తుత పరిస్థితులలో యోగా ప్రతి మనిషికి అవసరమనీ, ప్రతి మనిషి ఎంతో కొంత మానసిక ఆవేదనతో ఇబ్బంది వడుతున్నారనీ, వారికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగాలో ఆసనాలతో పాటు సూర్య నమస్కారములు శారీరకంగా, ప్రాణాయామం, ధ్యానం మానసికంగా ఎంతో ఉపయోగపడుతున్నాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు భాస్కరాచారి, వల్కి లింగయ్య ,గోరంట్ల శ్రీనివాస్, మల్లారెడ్డి,బాణాల శ్రీనివాస్ మధు ,కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సుధీర్,సైదులు, ఓ లింగయ్య, కళ్యాణి,సుజాత, రజిత శ్రీదేవి , సుజాత, దివ్య, ధనలక్ష్మి, జయలక్ష్మి మంజుల, లక్ష్మి,మాధవి, శ్రీలత,శ్రీనాథ్ శ్రీనివాస చారి, వీరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మంది విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యం




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై10:లక్ష మంది విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కృషి చేస్తుందని, అందులోభాగంగా సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోనియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో యువ వికాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. డిస్టిక్ గ్లోబల్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా కరోనా సమయంలో కోట్ల రూపాయల ఖర్చు పెట్టి ప్రజల కొరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు పూర్ణ శశికాంత్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఒక క్రమ శిక్షణ,పట్టుదల తో పాటు ఏకాగ్రత ఉన్నప్పుడే ఒక లక్ష్యాన్ని చేరుకోగలమని తెలిపారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ కొండ పల్లి లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండా లక్ష్మయ్య కోశాధికారి పాశం అనంతరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వాంకు డోతు వెంకన్న పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి ప్రిన్సిపాల్ మురళీధర్ తో పాటు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ,పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ వివిధ అంశములపై వక్తృత్వ,వ్యాస రచన పోటీలు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 10:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గల విద్యార్థిని విద్యార్థులకు పురపాలక సంఘ విధి విధానాలు, రెవెన్యూ, పారిశుద్ధ్యం మరియు ఇంజనీరింగ్ వివిధ అంశములపై వక్తృత్వ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.




ఇట్టి కార్యక్రమములో పురపాలక సంఘ కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీను, శానిటరీ ఇన్స్పెక్టర్ యం.అశోక్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్సు జీతాలు రాక అల్లాడిపోతున్న బతుకులు

మంచిర్యాల, జులై 10,(భారత శక్తి ప్రతినిధి):పేరుకు పోలీస్ హెూంగార్డ్సు పోలీసులతో సమానంగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న హెూంగార్డ్సు పోలీసులకు అన్ని విధాలుగా అలవెన్స్ ఇస్తారు. హెూంగార్డ్స్ కు మాత్రం ఏమీ ఉండదు. పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నటువంటి హెూంగార్డ్స్ టైంకు జీతాలు అందక ఈఎంఐ కట్టలేక, ఎక్స్ట్రా ఫైన్లతో పాటు మరియు చెక్ బౌన్స్ మరియు నెల జీతం ఎప్పుడు వస్తుందని వేచీ చూసే జీవితాలు హెూంగార్డ్స్ జీవితం హెూంగార్డ్స్ జీతం వచ్చిందంటే చిల్లర సామాన్లకాతలు మరియు పాల బిల్లు పేపర్ బిల్లు రూము కిరాయిలు ఇప్పుడైతే స్కూల్ పిల్లల ఫీజులు అన్ని అన్ని పాయే అంటున్నారు. హెూంగార్డ్స్ ఇంకెప్పుడు వస్తాయి జీతాలు వాస్తవానికి ప్రతి నెల 5వ తారీఖు లోకి వచ్చేవి వేతనాలు ఈసారి వేతనాలు బ్యాంకు ఖాతాలోకి జమ కాలేదు. తెలంగాణలో అందుకు గల కారణాలు ప్రభుత్వం వెల్లడించలేదు. తెలంగాణలో ప్రస్తుతం హెూంగార్డులు సుమారు 17000 మంది హెూంగార్డ్స్ ఉండగా వారిని బందోబస్తు డ్యూటీలు, ట్రాఫిక్ డ్యూటీలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సభలు సమావేశాలు నిర్వహిస్తారు. అయినప్పటికీ వారిని ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించడం లేదు. టిఏ అలవెన్సులు, హెచ్ఆర్ఏ ల తో పాటు యూనిఫామ్ అలవెన్సు సైతం లేదు, ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం లేదు. ప్రభుత్వం ఇటీవల ఇటీవల హెూంగార్లకు హెల్త్ కార్డ్స్ ఇస్తామని ప్రకటించిన ఆ ప్రక్రియ ఇంక



అమల్లోకి నోచుకోలేదు, అలాగే వారిని పెర్మనెంట్ రెగ్యులరేషన్ చేస్తామని మాట కూడా ఆ ప్రక్రియ ఇంకా అమలు తెలుసుకోలేదు. మరోవైపు పని చేస్తున్న దూర ప్రాంతంలో ఉన్న హెూంగార్డ్స్ ని వారి సొంత ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేయలేదు, వారి యొక్క సొంత గుటికి చేర్చట్లేదు కానీ ఈసారి మా హెూంగార్డుసు యొక్క జీవితాలు ఇంకెప్పుడు మారతాయి అంటూ హెూంగార్డుల ఆవేదన పడుతున్నారు. జీతం ఎప్పుడు వస్తుందని ఎదురుచూస్తూ ఉన్నారు. హెూంగార్డు వ్యవస్థకు ఆరోగ్య భద్రత ఏది లేదు, చేసుకుంటే జీతం లేకుంటే జీతం కూడా రాదు, కొంతమంది పోలీస్ శాఖలో ఇట్టి చాకిరిగా పనిచేస్తున్న చేస్తున్న హెూంగార్లు ఇంకొంతమంది దూర ప్రాంతాల్లో ఉద్యోగం చేసన్తా చాలీ చాలీచాలని జీతాలతో గడిపేస్తున్నారు. గత ప్రభుత్వం జీతం పెంచడం జరిగింది. మరి ఈ ప్రభుత్వం వారినీ ఏ విధంగా ముందరికి తీసుకెళ్తుందో వేచి చూడాలి.

# ముగిసిన నాట్స్ 8వ తెలుగు సంబరాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: తెలుగు సంబరాల కమిటీ కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్





ప్రత్యేక ప్రతినిధి, ఫ్లోరిడా, జూలై 10:ఫ్లోరిడా రాష్ట్రం టాంపాలో 8వ నాట్స్ తెలుగు సంబరాలు వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ సంభరాల్లో వేలాదిమంది తరలి వచ్చారు.వేదిక ప్రాంగణం తెలుగువాళ్ళతో క్రిక్కిరిసిపోయింది. మహాసభల కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, ఈ తెలుగు సంబరాలు విజయవంతానికి కృషి చేశారు.అంతే కాక సంబరాల కమిటీ డైరెక్టర్లు, కో డైరెక్టర్లు, చైర్, కో చైర్, టీం మెంబర్లు, విజయవంతానికి కృషి చేశారు.ఈ తెలుగు సంబరాల్లో నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేశ్, అల్లు అర్జున్, శ్రీలీల తో పాటు అలనాటి నటీమణులు జయసుధ, మీనా సందడి చేసారు.థమన్, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ తో మ్యాజిక్ చేసారు సంబరాలకు వచ్చిన వారిని ఉర్రుతలూగించారు.తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేల నెవ్వర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్ అనే విధంగా ఈ తెలుగు సంభరాలు అంభరాన్ని అంటాయి.నాట్స్ తెలుగు సంబరాల కోసం సైనికుల్లా పని చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాట్స్ కమిటీ కన్వీనర్ పాస్ట్ ఛైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ ఈ వేడుకలకు వచ్చిన అతిథులకు, కమ్యూనిటీకి, కళాకారులకు, సహకరించిన వలంటీర్లు అందరికీ నాట్స్ సంబరాల కమిటీ కన్వీనర్ ధన్యవాదాలుతెలియజేశారు.ఇది మన తెలుగు సంబరం జరుపుకుందాం కలిసి అందరం అనే నినాదం ప్రారంభమైన ఈ సంభరాల్లో 20 వేల మందికి పైగా హాజరయ్యారు.

నాట్స్ కన్వీనర్ పాస్ట్ ఛైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, సెక్రెటరీ మల్లాది శ్రీనివాస్ చక్కని ప్రణాళిక, సమన్వయంతో తమ సత్తా చాటారు.సంబరాలే కాక సామాజిక బాధ్యత గా హైదరాబాద్లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి నాట్స్ 85లక్షల విరాళం అందజేసింది. ఈ విరాళాన్ని ఆస్పత్రి చైర్మన్, సినీనటుడు నందమూరి బాలకృష్ణకు.. నాట్స్ లీడర్ షిప్ అందజేశారు. నందమూరి బాలకృష్ణ-వసుంధర దంపతులను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించారు.అనేక సాంస్కృతిక సామాజిక సేవ కార్యక్రమాలు సైతం విజయవంతంగా నిర్వహించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు తల్లిదండ్రులే:జేసీ అదితిసింగ్



కడప, జూలై 10(భారత శక్తి): విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు తల్లిదండ్రులే అని.. నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం పేరెంట్, టీచర్ల సమావేశాలను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. గురువారం కడప నగరపాలక ఉన్నత పాఠశాల (మెయిన్స్) లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ సభలో జేసీ మాట్లాడుతూ సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే అభివృద్ధికి కళ్లెం వేసినట్లే అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరం అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం మౌలిక వసతులే కాకుండా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను, సత్ ప్రవర్తనను నేర్పించే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందుకోసం పాఠశాల నిర్వహణ కమిటీలను పటిష్టంగా నిర్వహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు.ఇందుకోసం పేరెంట్స్ కమిటీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు సమన్వయంతో పనిచేసి ఆదర్శవంతంగా ముందుకెళ్లాలన్నారు. పాఠశాలలకు సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా పేరెంట్స్ కమిటీల ద్వారా నిర్వహించడం జరుగుతోందని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కడప మున్సిపల్ కార్పొరేషన్ స్కూలులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా అధునాతన వసతులు, అత్యంత సుచిగా, రుచిగా భోజనం అందించేందుకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు వయసుకు తగ్గట్టు ఎత్తు లేకపోయినా బరువు లేకపోయినా అటువంటి పిల్లల ప్రత్యేకంగా గుర్తించి వారికి మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఇచ్చే పోషకాలతో కూడిన ఆహారము అందించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు కూడా బలబర్ధకమైన ఆహారం అందించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.అనంతరం ఆ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించిన పలువురు పూర్వ విద్యార్థుల అనుభవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో భావోద్వేగాలకు లోనవుతూ పంచుకున్నారు.కార్యక్రమంలో ముందుగా అత్యధిక విద్యార్థుల సంఖ్య ఉన్న కడప మున్సిపల్ (మెయిన్) హై స్కూల్ లో పలు పాఠశాల తరగతి గదులు, పాఠశాల ఆవరణాన్ని, మోడల్ సెంట్రల్ కిచెన్ ను జేసీ పరిశీలించారు. ప్రస్తుత విద్యా విధానం, సిలబస్, పరీక్షల నిర్వహణ మొదలైన అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలను వారు అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో ముందుగా "తల్లికి వందనం" కార్యక్రమంలో భాగంగా.. విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం, పుష్పఅర్చన్లు చేయగా తల్లులు పిల్లలను దీవించడం జరిగింది. తదనంతరం తల్లుల ఉత్తమ రచనల పఠనం, ఉత్తమ విద్యార్థుల, పూర్వ విద్యార్థుల ప్రసంగం, విద్యార్థుల ప్రశ్నలకి ముఖ్య అతిథిలతో సమాధానాలు ఇవ్వడం జరిగింది."ఒక చెట్టు తల్లి పేరుతో" కార్యక్రమంలో భాగంగా.. ముఖ్య అతిథులు పిల్లలకు మొక్కలను అందివ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులు వారి తల్లుల పేరుతో ఒక్కో మొక్కను పాఠశాల ఆవరణలో నాటడం జరిగింది. అనంతరం కడప మున్సిపల్ కార్పోరేషన్ వారి ద్వారా.. పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిథులందరితో కలిసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.చివరగా తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని అతిథులు భోంచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, ఎంఇఓలు గంగిరెడ్డి, ఇర్షద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ , హెచ్ ఎం ముబీనా రెహ్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బైరామల్ గూడ చెరువు పునరుద్ధరణ జరిగేనా..?

- -స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆటలు ఆగేనా..?
- - చెరువులు ఆక్రమించి ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్న ఎమ్మెల్యే అనుచరులు.
- - అక్కడి పరిస్థితిని సమీక్షించిన హైడ్రా కమిషనర్.
- -ఎల్బీనగర్ చెరువుల కబ్జాకు స్థానిక ఎమ్మెల్యే అండదండలు.
- -తీవ్రంగా ఆరోపించిన మల్ రెడ్డి రాంరెడ్డి.
- -చెరువుల కబ్జాలపై హైడ్రా కమిషనర్ కు ఫిరాదు చేసిన రాంరెడ్డి.
- -చెరువులోని అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం.
- -మరోసారి ఎల్.బీ. నగర్ లోని చెరువులను సందర్శిస్తాను.
- -హామీ ఇచ్చిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.

ఎల్ బి నగర్, భారత శక్తి ప్రతినిధి, జూలై 10:చెరువుల కబ్జాల విషయంలో హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోంది.. ఎత్తి పరిస్థితుల్లోనూ నగరంలోని చెరువుల పరిరక్షణే ధ్యేయంగా రంగనాథ్ సారథ్యంలో హైడ్రా ముందుకు సాగుతోంది.. కబ్జాదారులు ఎంతటి వారైనా సహించేది లేదని కమిషనర్ హెచ్చరిస్తున్నారు.. ఈ క్రమంలోనే ఆయనకు అందిన ఫిర్యాదుల దృష్ట్యా ఎల్.బీ. నగర్ నియోజక వర్గంలోని బైరామల్ గూడ చెరువును సందర్శించారు..బైరామల్ గూడ చెరువు కబ్జాకు సంబంధించి రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హైడ్రా కమీషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన హైడ్రా కమీషనర్ తన అధికార బృందంతో కలిసి చెరువును పరిశీలించి కబ్జా అయిన స్థలాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరలో ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. చెరువు పరిసరాల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపడతామని, ఇందుకు సంబంధించి అన్ని శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మరొకసారి ఎల్బీనగర్ లో పర్యటించి అన్ని చెరువులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు.బైరామల్ గూడ చెరువు కబ్జా గురించి గతంలో రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు



తీవ్రంగా స్పందించడం జరిగిందని మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు.బైరామల్ గూడ చెరువును ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తన అనుచరులు కబ్జా చేయడం వల్లనే హస్తినాపుర డివిజన్ రెడ్డి కాలనీ తో పాటు 150 కాలనీల నుండి వచ్చే వరద నీరు వివిధ కాలనీలలోని ఇండ్లకు చేరుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అండదండలతో చాపల చెరువు, బైరామల్ గూడ చెరువులతో పాటు ఎల్బీనగర్ లోని ఇంకా కొన్ని చెరువులు కబ్జా చేసి, ప్లాట్లు చేసి అమ్ముకున్నారని మల్‌రెడ్డి రాంరెడ్డి ఆరోపించారు.ఎల్బీనగర్ లోని చెరువులను పరిరక్షించడానికి అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టి, పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# గాయ పడిన జింక ప్రాణాలకు రెస్క్యూ చేసిన మహిళా కానిస్టేబుల్స్

## -విజయవంతంగా కొనసాగుతున్న "నారిశక్తి" కార్యక్రమం:జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో,జూలై 10: నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని బ్రహ్మణ్ గావ్ గ్రామ శివారులో కుక్కల దాడికి గురైన జింకను గమనించిన గ్రామస్తులు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించారు. పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న నారిశక్తి బృందం తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకుని గాయం పడిన జింకను కాపాడారు.

[illegible] గాయాలపాలైన జింకకు అవసరమైన వైద్యసహాయం అందించేలా చర్యలు తీసుకొని, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి అటవీ శాఖ అధికారులకు అధికారికంగా ఆ జింక ను అప్పగించారు. పశువైద్యాధికారి చికిత్స అందించి అటవీ అధికారులకు అప్పగించారు. ఇట్టి విషయంలో




తక్షణమే స్పందించి నారిశక్తి విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్స్ తేజస్విని మరియు విజేత లను జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అభినందించారు.ఈ రెస్క్యూ లో నారిశక్తి బృందం మరియు అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 10:కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ బడ పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక సంక్షేమాన్ని విస్మరించి వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నారని బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ,ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బి.ఆర్.టి.యు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మిర్చి యార్డ్ నుంచి భారి ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వర్గాల శ్రమను దోపిడీ చేస్తూ పోరాడి సాధించుకున్న హక్కులను 39 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించడం అన్యాయం అన్నారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల సంక్షేమానికి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల పక్షమంటూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నాడన్నారు.ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జీవో 282ను విడుదల చేయడం దుర్మార్గమన్నారు.కార్మికుల పని వేళలను పెంచేందుకు నువ్వెవరు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. వెంటనే పెంచిన పని సమయాన్ని తగ్గించాలని ఆ జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు కార్మికులకు సమగ్ర చట్ట చేస్తామని ఆటో డ్రైవర్లకు రు 12000 నెలవారీగా అందజేస్తామని నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మంది



ఉన్న హమాలి కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అడుగులకు మడుగులొత్తే వారికి పదవులు ఇస్తూ అభివృద్ధి మరిచారని విమర్శించారు. దేశవ్యాప్తంగా మోడీకి వినిపించేలా సకల కార్మిక హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీఆర్ టి యు జిల్లా నాయకులు శివరామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ. అన్నపూర్ణ,బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి సవరాల. సత్యనారాయణ,బూర బాలసైదులు మాజీ కౌన్సిలర్ తహేర్ పాషా నాయకులు నరసింహారావు మహిళా నాయకులు సల్మా,కరుణ, మహేశ్వరి, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, శారద జ్యోతి, సుజాత, లక్ష్మి, లలిత, రమణ, సుధా, సావిత్రి చంద్రకళ, సాలమ్మ అనసూర్య, కమల హమాలీ నాయకులు లింగయ్య, నాను, బాలు, శ్రీను లాల్, రవి, మచ్చు, రాములు, నరసయ్య, మిల్లు డ్రైవర్స్ యూనియన్ సైదులు రవి, మున్సిపల్ యూనియన్ సోమయ్య నవీన్, వేంకటాద్రి, ఆటో యూనియన్ నాయకులు కుర్రి. సైదులు, అహ్మద్, ల తో పాటు భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఆ 'లార్డ్స్' హీరోలు ఇప్పుడేం చేస్తారో..?

FONT SIZE




: ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన గత మూడు మ్యాచుల్లో రెండింట్లో టీమ్‌ఇండియా గెలిచింది. ఒక్కదాంట్లో మాత్రం చిత్తుగా ఓడింది. 2014, 2021 పర్యటనల్లో ఇంగ్లాండ్‌పై గెలవగా.. 2018లో భారత్‌కు ఓటమి ఎదురైంది. ఈ మూడు పర్యటనలను గమనిస్తే ఓ పాయింట్ కామన్‌గా ఉంది. ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే ప్రస్తుత జట్టులో సభ్యులుగా ఉన్నారు. మరి వీరి ప్రదర్శన అప్పుడెలా ఉందో ఓ లుక్కేద్దాం..

స్టార్ ఆల్‌రౌండర్ జడేజా..

ప్రస్తుత జట్టులో లార్డ్స్‌లో ఎక్కువ అనుభవం కలిగిన క్రికెటర్లలో రవీంద్ర జడేజా ముందుంటాడు. 2014లోనే ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అతడు హాఫ్ సెంచరీ చేశాడు. బౌలింగ్‌లోనూ మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడనడంలో సందేహం లేదు. 2018లో అవకాశం దక్కించుకోని జడేజా.. 2021 పర్యటనకు వెళ్లాడు. కానీ పెద్దగా ప్రభావం చూపించలేదు. ఇప్పుడు కూడా వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేసి ఊపు మీదున్న అతడి నుంచి మరోసారి మంచి ప్రదర్శన రావాలని ఫ్యాన్స్ ఆకాంక్ష.

2018లో తొలిసారి లార్డ్స్‌లో ఆడే అవకాశం కేఎల్ రాహుల్‌కు వచ్చింది. అయితే, ఆ మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ.. 2021లో మాత్రం అదరగొట్టాడు. లార్డ్స్‌లో సెంచరీ చేసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. జేమ్స్ అండర్సన్, మార్క్ వుడ్, ఓలీ రాబిన్‌సన్ వంటి పేసర్లను ఎదుర్కొని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. సచిన్, విరాట్‌కు సాధ్యం కానివిధంగా లార్డ్స్‌లో శతకం చేసిన పదో భారత క్రికెటర్‌గా నిలిచాడు. గత రెండు పర్యాయాల తర్వాత కొన్ని మ్యాచుల్లో ఓపెనింగ్ నుంచి మిడిలార్డర్‌కు మారిన కేఎల్.. ఇప్పుడు మరోసారి ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తుండటం గమనార్హం.

ఈ ద్వయం చెలరేగాలి

లార్డ్స్‌లో భారత్ చివరిసారిగా 2021లో మ్యాచ్ ఆడింది. అందులో ఘన విజయం సాధించింది. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ 8 వికెట్లు తీసి సత్తా చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ బ్యాటర్లను వణికించాడు. పదునైన బౌలింగ్‌తో ఊచకోత కోశాడు. మరో పేసర్ బుమ్రా మాత్రం మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్లేమీ తీయలేదు. 26 ఓవర్లు వేసిన అతడు 79 పరుగులు ఇచ్చాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తన సత్తా చాటాడు. నిప్పులు కురిపించేలా 15 ఓవర్లలో 33 పరుగులే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌పై కుల్‌దీప్ కూడా మ్యాచ్ ఆడినప్పటికీ.. అతడి ప్రభావం ఏమీలేదు. ఈసారి కూడా కుల్‌దీప్ యాదవ్‌కు తుది జట్టులో అవకాశం కష్టమే.

# ఎలిమినేటర్‌లో శాన్ ఫ్రాన్సిస్కో ఓటమి.. ఛాలెంజర్ మ్యాచ్‌కు న్యూయార్క్



మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ఎంఐ న్యూయార్క్ అద్భుత విజయంతో ఛాలెంజర్ పోరుకు దూసుకెళ్లింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్కోపై రెండు వికెట్ల తేడాతో న్యూయార్క్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన శాన్ ఫ్రాన్సిస్కో 19.1 ఓవర్లలో 131 పరుగులకు ఆలౌటైంది. జేవియర్ బార్ట్‌లెట్ (44), కూపర్ కొనొల్లీ (23), బ్రాడీ కౌచ్ (19) రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో న్యూయార్క్ 19.3 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసి గెలిచింది. ట్రెంట్ బౌల్ట్ (22లి) ఆఖర్లో రెండు సిక్స్‌లు బాది తన జట్టుకు విజయాన్ని అందించాడు. బౌలింగ్‌లోనూ రెండు వికెట్లు తీసిన బౌల్ట్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

టపాటపా వికెట్లు.. ఆఖర్లో అతడు

స్వల్ప లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన న్యూయార్క్‌కు శుభారంభమే దక్కింది. తొలి వికెట్‌కు మోనాంక్ పటేల్ (33లి), క్వింటన్ డికాక్ (33) దూకుడుగా ఆడి 46 పరుగులు జోడించారు. స్వల్ప వ్యవధిలో డికాక్, నికోలస్ పూరన్ (1) ఔట్ కావడంతో ఇబ్బందుల్లో పడింది. మైకెల్ బ్రాస్‌వెల్ (18)తో కలిసి మోనాంక్ 36 పరుగులు జోడించాడు. మరోసారి విజృంభించిన శాన్ ఫ్రాన్సిస్కో బౌలర్లు కొద్ది తేడాలో మోనాంక్, బ్రాస్‌వెల్, కీరన్ పొలార్డ్ (5), తజిందర్ ధిల్లాన్ (4), హీత్ రిచర్డ్స్ (0)ను ఔట్ చేశారు. మాథ్యూ షార్ట్ (3/22) దెబ్బకు కుదేలైంది. దీంతో ఓటమి తప్పదని అంతా భావించారు. కానీ, ట్రెంట్ బౌల్ట్ ఒక్కసారిగా దూకుడు ప్రదర్శించాడు. హసన్ ఖాన్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు బాదాడు. అప్పటివరకు పొదుపుగా బంతులేసిన హసన్ (4/30) తన నాలుగో ఓవర్‌లో 15 పరుగులు సమర్పించాడు. ఇదే శాన్ ఫ్రాన్సిస్కో ఓటమికి ప్రధాన కారణం. చివరి ఓవర్‌లో ఏమాత్రం రిస్క్ తీసుకోని న్యూయార్క్ విజయాన్ని సొంతం చేసుకుంది. జులై 12న టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో ఛాలెంజర్ మ్యాచ్‌లో న్యూయార్క్ తలపడనుంది.

# కరుణ్ నాయర్ 'నెంబర్ 3' ప్లేయర్ కాదు: మాజీ క్రికెటర్




లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో భారత జట్టు మూడో టెస్టులో ఆడనుంది. రెండో మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన టీమ్‌ఇండియాకు లార్డ్స్‌లో మాత్రం పెనుసవాల్ తప్పదు. ఈ క్రమంలో తుది జట్టుపై మేనేజ్‌మెంట్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనని అందరిలోనూ ఆసక్తి పెరిగింది. గత రెండు టెస్టుల్లో అంతగా ప్రభావం చూపించని కరుణ్‌నాయర్‌పై వేటు పడే అవకాశం ఉందని సమాచారం. అతడికి బదులు సాయి సుదర్శన్‌ను తీసుకుంటే మంచిదనే సూచనలూ వస్తున్నాయి. గత టెస్టులో కుల్‌దీప్‌యాదవ్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసినవారూ లార్డ్స్‌కొచ్చేసరికి తమ అభిప్రాయాన్ని మార్చుకోవడం గమనార్హం.

"గత మ్యాచ్‌లో ఆసక్తికరమైన సెలెక్షన్లు జరిగాయి. వాటిల్లో కొన్నింటిని నేను అంగీకరించలేదు. చివరికి విజయం సాధించడంతో ఆ నిర్ణయాలన్నింటినీ కవర్ చేసేసింది. సాయి సుదర్శన్‌ను ఒక్క మ్యాచ్‌కే పక్కన కూర్చోబెట్టడం సరికాదు. కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలి. తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కాస్త ఫర్వాలేదనిపించాడు. లార్డ్స్ కోసం ఎంపిక చేసే జట్టులో అతడు తప్పకుండా ఉండాలి. మూడో స్థానంలో కరుణ్ నాయర్ బ్యాటింగ్‌కు వస్తున్నాడు. అతడు అంతగా ప్రభావం చూపించడం లేదు. సాయి సరిగ్గా సరిపోతాడు. కరుణ్ నాయర్ నా లెక్క ప్రకారం నెంబర్ 3 ప్లేయర్ కాదు. మూడో టెస్టులో బ్యాటింగ్ ఆర్డర్‌పై మేనేజ్‌మెంట్ ఇంకాస్త దృష్టి పెడుతుందని భావిస్తున్నా. ఇంగ్లాండ్ బౌలింగ్ ఎటాక్ మరింత దూకుడుగా ఉండే అవకాశం ఉంది'' అని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.

కుల్‌దీప్ ఛాన్స్‌పై భిన్నాభిప్రాయాలు

లార్డ్స్ వేదిక పేసర్లకు అనుకూలం. ఈ విషయంలో మరోమాట ఉండదు. దీంతో భారత తుది జట్టులో స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌కు అవకాశం రావడం కష్టమే. మాజీ పేసర్ వరుణ్ ఆరోన్ అవసరం లేదని చెప్పగా.. పార్థివ్ పటేల్‌తో పాటు దీప్‌దాస్ గుప్తా మాత్రం కుల్‌దీప్ యాదవ్‌కు చోటివ్వాలని సూచించారు. బుమ్రా, కుల్‌దీప్ స్పెషలిస్ట్‌లని.. వారిని పక్కనపెట్టడం సరైంది కాదని పార్థివ్ వ్యాఖ్యానించాడు. పిచ్ నెమ్మదించినప్పుడు చైనామన్ బౌలర్ కీలకంగా మారే అవకాశం ఉందని పార్థివ్ విశ్లేషించాడు.

# లార్డ్స్ టెస్టుకు ముందు డ్యూక్స్ బంతులపై రచ్చ..



ఇంగ్లాండ్ - భారత్ జట్ల మధ్య లార్డ్స్ వేదికగా మూడో టెస్టు. ఇలాంటి సమయంలో డ్యూక్స్ బంతులు తీవ్ర చర్చకు దారితీశాయి. అసలేంటి డ్యూక్స్ బంతుల వివాదం..?

తొలి టెస్టులో భారత బౌలర్లు తరచూ అంపైర్ల వద్దకు వెళ్లి.. బంతిని మార్చమని అడగడం చూశాం. రెండో మ్యాచ్‌లో ఆ పని ఇంగ్లాండ్ ఆటగాళ్లదిగా మారింది. బంతి త్వరగా ఆకారం మారుతుందని వాపోయారు. బంతి త్వరగా మెత్తబడుతోందని ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ఆటగాళ్లు, మ్యాచ్ అధికారుల మధ్య కాస్త చర్చకు దారితీసింది. కొన్నిసార్లు మ్యాచ్‌ను ఆలస్యం చేయడం వల్ల ఆయా జట్లకు అయాచిత లబ్ధి చేకూరిందని పలువురి వాదన. ఆ తర్వాత ప్రెస్ కాన్ఫరెన్సుల్లో ఇరుజట్ల ప్లేయర్లూ డ్యూక్స్ ( బంతులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

"బంతి త్వరగా ఆకారం మారిపోతే బౌలర్లకు చాలా కష్టం అవుతుంది. పిచ్ కంటే కూడా వేగంగా బంతి షేప్‌ఔట్ అయితే బౌలర్లకు వికెట్లు తీయడం ఇబ్బందికరం. మెత్తబడితే పేసర్లకు ఎలాంటి సహకారం లభించదు. ఎందుకు ఇలా మారుతున్నాయో అర్థం కావడం లేదు" - శుభ్‌మన్ గిల్, భారత కెప్టెన్

''వేం ఎప్పుడైనా విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ బంతుల విషయంలోనే సమస్య వచ్చేది. సాఫ్ట్‌గా తయారై ఆకారం మారిపోవడం చూసేవాళ్లం. ఇప్పుడు డ్యూక్స్ విషయంలో ఇలా రావడం సరిగ్గా అనిపించడం లేదు. దీనిపై ఏదోఒక పరిష్కారం కనుక్కోవాల్సిందే" - బెన్ స్టోక్స్, ఇంగ్లాండ్ కెప్టెన్

''ఇది అతిపెద్ద సమస్య. వేగంగా బంతి ఆకారం మారిపోవడం దారుణం. ఈ సిరీస్‌లోనే ఇలా జరిగింది. ఇంతకుముందెప్పుడూ నేను చూడలేదు. ఇది కచ్చితంగా ఆటగాళ్లకు చిరాకు తెప్పించే అంశమే. బంతి కొన్ని ఓవర్లకే మృదువుగా మారుతోంది. ఆ తర్వాత మళ్లీ కొత్త బంతి తీసుకునేవరకు బౌలర్లకు కష్టమవుతోంది. బ్యాటర్లు కూడా బంతి స్వభావానికి తగ్గట్టుగా ఆటను మార్చుకోవాల్సి వస్తోంది. ఇది క్రికెట్‌కు అంత మంచిది కాదు" - రిషభ్ పంత్, భారత జట్టు వైస్ కెప్టెన్

గాజ్ టెస్టు చేసినా...

మూడో టెస్టు ముందు క్రికెటర్లు తమ అభిప్రాయం వెల్లడించారు. కానీ, గత రెండు మ్యాచుల్లోనూ అంపైర్ల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. బంతి సక్రమంగా ఉందా? లేదా? అని ఫీల్డ్ అంపైర్లు ఒకటికి రెండుసార్లు చెక్ చేసిన సందర్భాలను చూశాం. అందుకోసం 'బాల్ గాజ్' పరికారాన్ని వినియోగించారు. ఇందులోనూ రెండు రింగ్‌లు ఉంటాయి. ఒకటి చిన్నగా.. రెండోది కాస్త పెద్దగా ఉంటుంది. ఈ రెండింట్లోనూ ఫిట్ కాకపోతేనే బంతిని మార్చేందుకు అంపైర్లు మొగ్గు చూపిస్తారు. కొత్త బంతితో ప్రతి మ్యాచ్‌ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత 80 ఓవర్ల తర్వాతే ఫీల్డింగ్ జట్టు రెండో కొత్త బంతిని తీసుకోవాల్సి ఉంటుంది. మధ్యలో ఏదైనా సమస్య వల్ల బంతి పాడవడం లేదా స్టాండ్స్‌లో పడి తీసేందుకు కుదరకపోతే బంతిని మారుస్తారు. అప్పుడు కొత్త బాల్‌ను ఇవ్వరు. ఆ సమయంలో ఎలాంటి పరిస్థితుల్లో బంతి ఉందో.. అలాంటి దానినే వినియోగిస్తారు. ఇప్పుడు డ్యూక్స్ బంతుల విషయంలో విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఐసీసీ ఎలా స్పందిస్తుందో చూడాలి. గత రెండు మ్యాచుల్లో భారీగా పరుగులు వచ్చాయి. బౌలర్లకు కాస్త కష్టంగానే మారింది. అయితే, లార్డ్స్‌లో పేసర్లకు పండగే. ఇలాంటప్పుడు పెద్ద సమస్య కాకపోవచ్చు.

డ్యూక్స్ ప్రతినిధులు ఏమంటారు?

ఆట మారినప్పుడు నిబంధనలు కూడా మారాలనేది డ్యూక్స్ బంతులను తయారుచేసే సంస్థ ప్రతినిధి దిలీప్ జగ్‌జోడియా చెప్పిన మాట. "ప్రతిఒక్కరూ బంతిని తప్పుబడుతున్నారు. ఎప్పుడైతే ఒక బ్యాటర్ డకౌట్ అయితే అప్పుడు పిచ్ వల్లే ఇదంతా అని సంబరపడతారు. అదే, ఏదైనా బౌలర్‌కు వికెట్ దక్కకపోతే బంతిపై అభాండాలు వేస్తారు. ఎప్పుడైనా సరే బంతి చెడిపోవాలి. ఇదేమీ రాయి కాదు. ఇలాంటి సమయంలో మ్యాచ్ అధికారులు కొత్త నిబంధనలు తీసుకొస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. రెండో కొత్త బంతిని 60 నుంచి 70 ఓవర్ల మధ్యే ఇచ్చేలా రూల్స్‌ను మార్చుకోవచ్చు" అని దిలీప్ వెల్లడించారు.

# వైభవ్ సూర్యవంశీ కోసం ఆరు గంటలు ప్రయాణించి..

ఐపీఎల్‌లో అదరగొట్టిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి భారత్‌లోనే కాకుండా.. ఇంగ్లాండ్‌లోనూ అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం యూత్ జట్టు తరఫున ఇంగ్లాండ్‌లోనే ఉన్న వైభవ్‌ను కలిసేందుకు ఇద్దరు అభిమానులు దాదాపు 6 గంటలపాటు ప్రయాణించి మరీ వచ్చారు. వైభవ్‌తో ఫొటో దిగాలని.. అందుకోసం చాలా కష్టపడి వచ్చినట్లు పేర్కొన్నారు. ఫ్యాన్స్ స్టోరీని రాజస్థాన్ రాయల్స్ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

"వీరిద్దరూ బెస్ట్ ఫ్యాన్స్ అనేందుకు ఇంకేం ఆధారాలు కావాలి. అనన్య, రివా ఇద్దరూ ఆరు గంటలపాటు ప్రయాణించి వోర్సెస్టర్‌కు వచ్చారు. పింక్ జెర్సీలను ధరించి వచ్చిన వారికి వైభవ్ సూర్యవంశీ ఫొటోగ్రాఫ్ ఇచ్చాడు. ఇది వారిద్దరికీ గుర్తుండిపోయే రోజు" అని రాజస్థాన్ పోస్టు చేసింది.

# వెజిటబుల్ వయాగ్రాలా 'బీట్‌రూట్'?

బీట్‌రూట్.. వెజిటబుల్ వయాగ్రాలా పని చేస్తుందని నెట్టింట ప్రచారం జరుగుతున్నది. స్త్రీ, పురుషుల లైంగిక సామర్థ్యాన్ని ఇది పెంపొందిస్తుందన్న వార్త వైరల్ కావడంతో ఆస్ట్రేలియా సూపర్ మార్కెట్లలో బీట్‌రూట్ కొరత ఏర్పడిందట. యూకేలో టీవీ డాక్టర్ మేఖెల్ మోస్లా బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని చెప్పాడంటూ ఓ వార్త వైరల్‌గా మారింది.



వాస్తవం: బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని డాక్టర్ మోస్లా చెప్పినట్టు కానీ, శాస్త్రీయంగా ఆ విషయం రుజువైనట్లు కానీ ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. బీట్‌రూట్‌లో విటమిన్ బీ, సీ, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. రక్త ప్రసరణకు ఇవి బాగా దోహదపడతాయి. బీట్‌రూట్ కామోద్దీపనగా పనిచేస్తుందని రోమన్లు నమ్ముతారు. అక్కడ వారు అందుకోసమే బీట్‌రూట్ రసాన్ని సేవిస్తారట. అయితే మనం బీట్‌రూట్ తిన్నప్పుడు, బ్యాక్టీరియా, ఎంజైమ్‌లతో కూడిన రసాయన ప్రతి చర్యలు బీట్‌రూట్‌లోని నైట్రేట్‌ను నైట్రేట్‌గా, తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుస్తాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను విస్తరించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది లైంగిక సామర్థ్యంపై సానుకూల ప్రభావం చూపొచ్చు.

# ఈ డ్రింక్‌తో రోజు ప్రారంభిస్తే రోజంతా ఉత్సాహం, ఉత్తేజం

: మనం రోజును ఎలా ప్రారంభించామనే దానిపై మిగిలిన రోజంతా మనం ఎంత ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండగలమనేది ఆధారపడి ఉంటుంది. ఈ నిబంధన అందరికీ వర్తించినా ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించే వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. రాత్రంతా విశ్రాంతి తీసుకున్న అనంతరం రోజంతా మన పనులు చేసుకునేందుకు మన శరీరానికి అత్యవసర విటమిన్లు, పోషకాలు అవసరం.




దీనికోసం ఉదయాన్నే నిర్ధిష్ట ఆహారాలు, పానీయాలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ జాబితాలో ఉండాల్సిన అద్భుతమైన పానీయం ఎండు ద్రాక్ష నీరు. ఈ అద్భుత పానీయం పలు ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ కిస్‌మిస్‌లు నానబెట్టిన నీరు తాగితే రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా గడపవచ్చని అంటున్నారు.

ఎండు ద్రాక్ష నీరు తాగడం ద్వారా గ్యాస్, కడుపుబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను నివారించవచ్చు. జీర్ణశక్తి సాఫీగా సాగేందుకు ఈ పానీయం ఉపకరిస్తుంది. చర్మ సంరక్షణకూ ఈ పానీయం పనిచేస్తుందని అంటున్నారు. విటమిన్ ఏ, సీ పుష్కలంగా ఉండటంతో ఎండు ద్రాక్ష నీరు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్ష నీటితో ఆరోగ్య ప్రయోజనాలు పరిశీలిస్తే..

# ఈ జాగ్రత్తలు పాటిస్తే వేసవిని ఆరోగ్యంగా దాటేయొచ్చు

వేసవికాలం మొదలైందో లేదో రాష్ట్రంలో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రానున్న రోజుల్లో భానుడి భగభగలు మరింత హెచ్చుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మండే ఎండలంటే అందరికీ భయమే! ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల వల్ల వృద్ధులకు ప్రమాదం పొంచి ఉన్నది.



వయసు పైబడటంతో వారి శరీరంలో వేడిని నియంత్రించే సామర్థ్యం క్రమంగా తగ్గుతుంది. దీంతో వాళ్లు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అంతమాత్రాన ఆందోళన చెందాల్సిన పనిలేదు. సరైన జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవిని ఆరోగ్యంగా దాటేయొచ్చు.

వేడి వాతావరణంలో శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా చూసుకోవాలి. దాహంగా అనిపించకపోయినా, తరచూ ద్రవాహారం తీసుకోవడం తప్పనిసరి. కాఫీలు తగ్గించాలి. మద్యపానానికి దూరంగా ఉండాలి. ఇవి నిర్జలీకరణానికి కారణం అవుతాయి.

వృద్ధుల్లో%ా% ముఖ్యంగా గుండె, మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు, నీటిని పరిమితంగా తీసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నవారు.. వేసవిలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యాహ్న సమయాల్లో ఇంటిపట్టున ఉండటం మంచిది. అత్యవసరమై బయటికి వెళ్లాల్సి వస్తే.. గాలి తగిలేలా వదులు దుస్తులు ధరించాలి, గొడుగు నీడన నడవాలి.

మధ్యాహ్నం ఏసీ, కూలర్ వాడటం మంచిది. అవకాశం లేనివాళ్లు గదిలో ఫ్యాన్‌గాలి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి. తడి టవల్ వాడటం వల్ల.. ఫ్యాన్ నుంచి వచ్చే వేడిగాలి కొంత చల్లబడుతుంది.

బయటికి వెళ్లినప్పుడు వదులుగా ఉండే, లేత రంగు దుస్తులను ధరించాలి. వెడల్పు అంచులతో ఉన్న టోపీలు పెట్టుకుంటే.. ఎండ నుంచి రక్షణ లభిస్తుంది.

కొన్ని ఔషధాలు శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. వైద్యుడిని కలిసి మీ ప్రిస్క్రిప్షన్‌లో అలాంటి మందులు ఏమైనా ఉంటే, వాటి ప్రభావం గురించి తెలుసుకోండి.

మీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు, వడగాలుల తీవ్రత గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోండి. తగు జాగ్రత్తలు తీసుకోండి.

ఆహారం విషయంలోనూ నిపుణుల సలహాలు పాటించాలి. మసాలాలు ఉండే పదార్థాలు తగ్గించడం చాలా అవసరం.

వడదెబ్బకు గురైనట్టు అనిపించినా, ఒంట్లో కలవరపాటుగా ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# ఫ్రూట్ VS ఫ్రూట్ జ్యూస్ .. ఆరోగ్యానికి ఏది మేలు చేస్తుందంటే..!

: పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతుంటారు. అయితే అదే పనిగా ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుందని అయితే పండ్ల రసాల్లో ఫైబర్ చాలావరకూ కోల్పోతామని చెబుతున్నారు.



తాజా పండ్ల రసం తీసుకోవడం, పండును పూర్తిగా తీసుకోవడం వేర్వేరు ఫలితాలు ఇస్తాయని ప్రముఖ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ సంగీతా తివారీ వివరించారు. ఫైబర్ లేకపోవడంతో ఫ్రూట్ జ్యూస్ త్వరగా బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగేందుకు కారణమవుతుంది. పండ్ల కంటే పండ్ల రసాల్లో అధిక క్యాలరీలుండటంతో పాటు చక్కెర అధికంగా ఉంటుంది.

పండ్లలో విటమిన్స్, మినరల్స్, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అయితే పండ్ల రసాల్లో కొన్ని పోషకాలు ముఖ్యంగా విటమిన్ సీ వంటివి జ్యూస్ తయారుచేసే ప్రక్రియలో కోల్పోతామని సంగీతా తివారీ తెలిపారు. పండ్ల రసాలతో పోలిస్తే పండ్లలో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావన కలిగించి అధికంగా ఆహారం తీసుకోవడాన్ని నిరోధించడంతో పాటు మలబద్ధకం నివారించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది.

# ఎముకలు దృఢంగా ఉండాలంటే..!

బాల్యం నుంచి వృద్ధాప్యం వరకూ ఆరోగ్యంగా చలాకీగా ఉండాలంటే దృఢమైన, ఆరోగ్యకర ఎముకలు అవసరం. ఎముక పుష్టిని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. విటమిన్లు, మినరల్స్‌తో కూడిన సమతులాహారం తీసుకోవాలి. ఎముకలు దెబ్బతినకుండా ఉండేందుకు 50 ఏండ్ల వయసు నుంచి తరచూ బోన్ డెన్సిటీ పరీక్షలు చేయించుకోవాలి.



ఊబకాయం ఎముకలు, కీళ్లపై ఒత్తిడి పెంచడంతో బరువు అదుపులో ఉండేలా చూసుకోవాలి. సమతులాహారంతో పాటు నిత్యం వ్యాయామం చేస్తూ బరువు పెరగకుండా చూసుకోవాలి. ఇక ఆరోగ్యకర ఎముకల వృద్ధికి క్యాల్షియం అధికంగా ఉండే డైరీ ఉత్పత్తుల (పాలు, పెరుగు, వెన్న)ను తీసుకోవాలి.

వీటితో పాటు ఆకు కూరలు, కూరగాయలు, పోర్టిఫైడ్ సిరిల్స్, తోఫు, బాదం వంటి ఆహార పదార్ధాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. శరీరానికి తగినంత సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. ఎముకల ఆరోగ్యానికి ఈ సూచనలు పాటిస్తే మేలు..

# చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా?



మా పాపకు ఆర్నెల్లు. జ్వరంగా ఉందంటే పీడియాట్రిషన్ దగ్గరకు తీసుకెళ్లాం. జలుబు, దగ్గు లాంటివేం లేవు. పరీక్షలు చేస్తే యూరిన్‌లో ఇన్ఫెక్షన్ ఉందని తెలిసింది. యాంటిబయాటిక్స్ ఇస్తే జ్వరం తగ్గింది. అయినా కూడా ఇంకా వేరే టెస్టులు, స్కాన్‌లు చేయాలని వైద్యులు సూచించారు. చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా? సలహా ఇవ్వండి.

%మీరు చెప్పిన వివరాల ప్రకారం మీ పాపకు యూరినల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్టు తెలుస్తున్నది. మామూలుగా జలుబు, దగ్గుతో జ్వరం ఉన్నట్లయితే వాటికి సంబంధించిన వైరస్ కారణంగా భావించొచ్చు. కానీ, జలుబు లేకుండా జ్వరం వస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ కావొచ్చని అనుమానిస్తారు. అటువంటి సమయంలోనే మీ వైద్యుడు యూరిన్ టెస్టులు చేయించారు.

యూరిన్ ఇన్ఫెక్షన్ నిర్ధారణ అయ్యింది. అది మూత్రాశయానికే పరిమితమయ్యిందా? లేక మూత్రపిండాల వరకు పాకిందా? అనే విషయం తెలుసుకునేందుకు అల్ట్రాసౌండ్ స్కాన్ చేస్తారు. అంతేకాకుండా మూత్రనాళాలు, మూత్రపిండాలు, మూత్రాశయంలో ఏమైనా పుట్టుకతోనే నిర్మాణపరమైన లోపాలేమైనా ఉన్నాయేమో పరిశీలిస్తారు. ఇంకా ఎంసీయూజీ (మైక్చురేటింగ్ సిస్టోయూరెథ్రోగ్రామ్) చేయడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే ఒకవేళ మూత్రపిండాల్లో తయారైన మూత్రం మూత్రనాళాల ద్వారా మూత్రాశయంలోకి చేరుతుంది.

మూత్రాశయం నుంచి మూత్రం తిరిగి మూత్రనాళాల్లోకి రాకూడదు. అలా రావడం వల్ల తరుచూ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అందుకే టెస్టులు చేస్తారు. ఇన్ఫెక్షన్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో తెలుసుకునేందుకు డీఎంఎస్ఏ (డైమెర్‌క్యాప్టో సక్సినిక్ యాసిడ్) స్కాన్ చేస్తారు. దీనిద్వారా కిడ్నీల్లో స్కార్ ఏమైనా ఏర్పడిందా? అని తెలుసుకునేందుకు కూడా టెస్టులు చేయిస్తారు. కాబట్టి ఈ టెస్టులన్నీ చేయించడం మంచిది.

# ఈ కూరగాయలతో ఇన్‌ఫ్లమేషన్‌కు చెక్

శరీరంలో ఇన్‌ఫ్లేమేషన్ (మంట, వాపు ప్రక్రియ)ను నివారించే ఆహారాలను తీసుకోవడంపై అవగాహన పెరుగుతోంది. మనం తీసుకునే ఆహారం ఇన్‌ఫ్లమేషన్‌పై పెను ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఐదు కూరగాయలు మన శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు సాయపడతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించే కూరగాయల్లో ముందుగా బెల్‌పెప్పర్స్ ముందువరసలో నిలుస్తాయి.బెల్‌పెప్పర్స్‌లో విటమిన్ ఏ, విటమిన్ సీతో పాటు యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి.

# గుండె ఆరోగ్యం కోసం రోజుకు ఎంత సాల్ట్ తీసుకోవాలంటే..!

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా హృద్రోగాలు అత్యధిక మరణాలకు కారణమవుతున్నాయి. గత కొన్నేండ్లుగా యువతతో పాటు పెద్దల్లో హృద్రోగాలు గణనీయంగా పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. శారీరక వ్యాయామం లేకపోవడం, ప్రాసెస్డ్ ఆహారపదార్ధాలు అధికంగా తీసుకోవడం, పొగతాగడం, అధిక బరువు, మధుమేహం, అధిక రక్తపోటు వంటివి గుండె జబ్బుల ముప్పును పెంచుతున్నాయి.



మనం తీసుకునే ఆహారం కూడా గుండెపై పలురకాలుగా పెను ప్రభావం చూపుతుంది. రోజూ అధికంగా ఉప్పు వాడకం గుండెపై ప్రభావం చూపడంతో పాటు ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. శరీరం విధులు సక్రమంగా నిర్వర్తించేందుకు సాల్ట్‌లో ఉండే సోడియం కీలకమైన మినరల్ కాగా, దీన్ని అధికంగా తీసుకుంటే బీపీ, బరువు పెరగడంతో పాటు కడుపుబ్బరం, వాపు వంటి అనారోగ్యాలకు దారితీస్తుంది. ఇది గుండె, కిడ్నీల పనితీరునూ దెబ్బతీస్తుంది. రోజుకు 2300 మిల్లీగ్రాములు అంటే 5 గ్రాములకు మించి ఉప్పు వాడకూడదని అమెరికన్ హెల్త్ అసోసియేషన్ సూచిస్తోంది.

ఇక బీపీతో బాధపడేవారు రోజుకు 1500 మిల్లీగ్రాములు మించి సోడియం తీసుకోకూడదు. అంటే రక్తపోటు బాధితులు రోజుకు ఒక టీస్పూన్ కంటే తక్కువ సాల్ట్‌ను తీసుకోవాలి. సాల్ట్‌ను తగ్గించుకోవాలంటే సోడియం తక్కువగా ఉన్న ఆహారపదార్ధాలను తీసుకోవాలి. ఆహారపదార్ధాలపై లేబుల్స్‌ను పరిశీలించి సోడియం తక్కువగా ఉన్న పదార్ధాలను ఎంపిక చేసుకోవాలి. పొటాషియం అధికంగా ఉన్న ఆహార పదార్ధాలను ఎంపిక చేసుకోవాలి. సోడియం ప్రభావాన్ని తగ్గించే పొటాషియంతో కూడిన అరటిపండ్లు, బంగాళాదుంపలు, పాలకూర, పుచ్చకాయ, బీట్రూట్ వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy